RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:13 TUESDAY ,JUNE 15,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :13 మంగళవారం, జూన్ 9, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## ప్రజల అవసరాలకు అనుగుణంగా

# విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు...

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన కార్యాలయం ఉపయోగపడుతుంది..

-కూసుమంచి మండల కేంద్రంలో ఈఆర్‌వో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**ప్రజలకు నాణ్యమైన, నిరంతరా య విద్యుత్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో -2లో

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



-నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం బిల్లులు విడుదల..

-రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు..

-కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న

-రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## అబద్ధాలు ప్రచారం చేసే హరీశ్ రావుకు

# గరుడ పురాణంలో శిక్ష తప్పదు




- మీడియా హెడ్‌లైన్స్ కోసమే కేటీఆర్, హరీశ్ రావు రాజకీయాలు చేస్తున్నారన్న యెన్నం
- తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నా కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదని విమర్శ
- భూబకాసురుల విషయంలో హైడ్రా హిట్లర్‌లా పనిచేస్తుందని వ్యాఖ్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**ఆర్ఎస్ అగ్రనేతల వైఖరిపై తెలంగాణ ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయి లో విమర్శలు గుప్పించారు. సీఎల్పీ మీడియా హాల్‌లో మీడియాతో -మిగతా2లో

## సివిల్ డ్రెస్సులో వెళ్లి హైదరాబాద్ పబ్ గుట్టురట్టు చేసిన మహిళా డీసీపీ!



-హైదరాబాద్‌లోని ఓ పబ్‌లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై బట్టబయలు -స్వయంగా వెళ్లి గుట్టురట్టు చేసిన మహిళా డీసీపీ రితి రాజ్ -వ్యభిచారం, మైనర్లకు అనుమతి వంటి పలు ఉల్లంఘనలు గుర్తింపు-పబ్ సిబ్బందిలో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు-బీఎన్ఎస్, పీటా చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం 2

# భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- రూ.97 లక్షల సుడా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనం ప్రారంభం..
- రఘునాథపాలెం మండలం వి.వి.పాలెంలో పర్యటించిన మంత్రి తుమ్మల..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రఘునాథపాలెం భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి - మిగతా2లో

## ఎబోలాపై తెలంగాణ ప్రభుత్వం

# పూర్తి అప్రమత్తం



-ఎబోలాపై దామోదర్ రాజనర్సింహ సమీక్ష

-విమానాశ్రయంలో స్క్రీనింగ్, సర్వైలెన్స్‌ను కట్టుదిట్టం చేసినట్టు వెల్లడి

-ఇద్దరు ప్రయాణికులకు ఎబోలా నెగెటివ్ వచ్చిందన్న మంత్రి

### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిఘా కట్టుదిట్టం!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**ప్రపంచాన్ని టెన్షన్ పెడుతున్న ఎబోలా వైరస్ నియంత్రణపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్వైలెన్స్‌ను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై విమానాశ్రయం నుంచే 21 రోజుల పాటు కఠిన పర్యవేక్షణ - మిగతా2లో




2

## హెచ్‌సీఏ అధ్యక్షుడు అమర్ నాథ్ ఎన్నిక

# చెల్లదన్న హైకోర్టు

# సీఎం రేవంత్ హిట్లర్ కన్నా ఎక్కువ



ఆడపిల్లలు, పేదలకు చదువులు దూరం చేసేందుకే ప్రభుత్వ స్కూళ్లు మూసేస్తామంటున్నడు

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**సీఎం రేవంత్ రెడ్డి హిట్లర్ మాత్రమే కాదు అంతకన్నా ఎక్కువని.. ఆడ పిల్లలు, పేదలకు చదువును దూరం చేస్తున్న ఆయన 2లో

# నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే

-కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి

-రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని వెల్లడి

2



2

## మరో రెండుమూడు రోజుల్లో తెలంగాణలోకి 'నైరుతి'

10-12 మధ్య రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల ప్రవేశం

4న ఆలస్యంగా కేరళను తాకిన రుతుపవనాలు

# ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు

-**మొదటిపేజీ తరువాయి** :ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నూతనంగా నిర్మించిన ఈఆర్వో కార్యాలయం ద్వారా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, విద్యుత్‌కు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసచారి, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-**మొదటిపేజీ తరువాయి** : ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కేవలం ఇళ్ల మంజూరుతోనే బాధ్యత ముగిసిపోయిందని భావించకుండా నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాజుపేట గ్రామంలో వన్నాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజుపేట గ్రామంలో మంజూరైన గృహాల్లో నాలుగు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని, గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్లు పూర్తై గృహప్రవేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామని వెల్లడించారు. అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ డ్రెస్సులో వెళ్లి హైదరాబాద్ పబ్ గుట్టురట్టు చేసిన మహిళా డీసీపీ!

-**మొదటిపేజీ తరువాయి** : హైదరాబాద్ నగరంలోని ఒక ప్రముఖ పబ్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణి నేరుగా రంగంలోకి దిగారు. సివిల్ డ్రెస్సులో వెళ్లి ఆకస్మిక దాడి నిర్వహించి, అక్కడ గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచార దందాతో పాటు పలు అక్రమాలను బట్టబయలు చేశారు. ఈ ఘటన కూకట్‌పల్లి ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. కూకట్‌పల్లి డీసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న 2018 బ్యాచ్ ఐపీఎస్ అధికారిణి రితి రాజ్, స్థానిక 'కింగ్స్ అండ్ క్వీన్స్' (క్లబ్ మస్తీ) పబ్‌పై ప్రత్యేక నిఘా పెట్టారు. పబ్‌లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో, ఆమె మొదట స్వయంగా మారువేషంలో వెళ్లి అక్కడి పరిస్థితులను నిర్ధారించుకున్నారు. అనంతరం పోలీసు బృందంతో కలిసి మెరుపు దాడి చేశారు. వివిధ మీడియా కథనాల ప్రకారం, కస్టమర్లను ఆకర్షించడం కోసం పబ్ యాజమాన్యం యువతులను పావులుగా వాడుకుంటూ వ్యభిచారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. యువకులతో సదరు మహిళలు పరిచయాలు పెంచుకుని, వారితో చాటింగ్ చేస్తూ పబ్ కు రప్పించడం ఈ ప్లాన్ లో భాగం. వారి ద్వారా కస్టమర్ల నుంచి భారీగా బిల్లులు వసూలు చేస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో నలుగురు మహిళలు, ఐదుగురు పురుషులు సహా మొత్తం తొమ్మిది మంది పబ్ సిబ్బందిని అదుపులోకి తీసుకుని, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో మరిన్ని నిబంధనలు ఉల్లంఘనలు కూడా వెలుగుచూశాయి. పబ్‌లోకి మైనర్లను అనుమతించడం, నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా మద్యం, ఆహారం సరఫరా చేయడం, పోలీసుల నుంచి అవసరమైన నిరభ్యంతర పత్రం లేకపోవడం వంటి అక్రమాలను గుర్తించారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పీటా చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సదరు పబ్‌పై 2025లో కూడా గతంలో పలు కేసులు నమోదైనట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి.

# భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి..

-**మొదటిపేజీ తరువాయి** : అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల ఉపకేంద్ర స్థాయి లో పశు వైద్యశాల భవనం వి.వి.పాలెంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పశు సంపద రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా పశు వైద్యశాలకు పరిసర ఐదు, ఆరు జిల్లాల్లో మంచి గుర్తింపు ఉందని, కొన్ని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు భూమి వినియోగం సమర్థవంతంగా ఉండాలని సూచించారు. పాఠశాల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాల్లో లేదా వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను మరమ్మతులు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఉప సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్, ఆత్మ చైర్మన్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీఏ అధ్యక్షుడు అమర్ నాథ్ ఎన్నిక చెల్లదన్న హైకోర్టు

-**మొదటిపేజీ తరువాయి** : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ రాజకీయాల్లో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. హెచ్‌సీఏ అధ్యక్షుడు అమర్‌నాథ్ ఎన్నిక చెల్లదని స్పష్టం చేస్తూ, అతడిని వెంటనే పదవి నుంచి తొలగించాలని ఆదేశించింది. స్పెషల్ ఏజీఎం నిర్వహించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. 2023 అక్టోబర్ ఎన్నికల్లో అమర్‌నాథ్ కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో నాటి అధ్యక్షుడు జగన్ మోహన్ రావు చేతిలో ఓడిపోయారు. అయితే, జగన్ మోహన్ రావు సమర్పించిన 'శ్రీ చక్ర క్లబ్' పత్రాలు నకిలీవని, ఆ క్లబ్ ఉనికిలోనే లేదని అమర్‌నాథ్ బీసీసీఐ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో 2018లోనే జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి ఈ క్లబ్ మార్పు చట్టవిరుద్ధమని తీర్పునిచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా, హెచ్‌సీఏ కార్యకలాపాలు ఆగకూడదనే ఉద్దేశంతో రన్నరప్‌గా నిలిచిన అమర్‌నాథ్‌ను అధ్యక్షుడిగా జస్టిస్ కైత్ ప్రకటించారు. అయితే, రన్నరప్‌గా ఉన్న వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. అమర్‌నాథ్ ఎన్నిక నిబంధనలకు విరుద్ధమని తేల్చింది. ఈ తీర్పుతో హెచ్‌సీఏలో మళ్లీ ఎన్నికల వేడి మొదలైంది.

# నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

-**మొదటిపేజీ తరువాయి** : నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో బొగ్గు రంగాన్ని అవినీతి రహితంగా మార్చామని... ప్రస్తుతం దేశంలో బొగ్గు నిల్వలు రికార్డు స్థాయిలో 189 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రస్తుతం 'అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్' (బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియ) పై చురుగ్గా అధ్యయనం చేస్తోందని మంత్రి వెల్లడించారు. దీనిపై ప్రైవేట్ కంపెనీలతో జూన్ 11న ఒక కీలక సమావేశం జరగనుందని, 2028 నాటికి అన్ని బొగ్గు బ్లాకులను మూసివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మిషన్ కింద రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని.. ప్రస్తుతం భారతదేశం 24 రకాల కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటోందని, ఇందులో భాగంగానే అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్ బ్లాకులను ప్రభుత్వం దక్కించుకుందని వివరించారు.

# అబద్ధాలు ప్రచారం చేసే హరీశ్ రావుకు గరుడ పురాణంలో శిక్ష తప్పదు

-**మొదటిపేజీ తరువాయి** : ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామనడం, మూసీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. కేవలం మీడియా హెడ్‌లైన్స్ కోసమే కేటీఆర్, హరీశ్ రావు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అబద్ధాలు ప్రచారం చేసే వారికి గరుడ పురాణంలో శిక్ష ఖరారవుతుందని... హరీశ్ రావు ఆ శిక్ష అనుభవించక తప్పదని వ్యాఖ్యానించారు. 150 మీటర్లకు తుమ్మిడిహెట్టి నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నా నాటి కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు తెలంగాణ నేత విద్యాసాగర్ రావు అక్కడ గవర్నర్‌గా ఉన్నా ఉపయోగించుకోలేదని విమర్శించారు. పదేళ్ల పాలనలో హైదరాబాద్‌కు ఒక్క ఎంజీడీ అదనపు నీటిని కూడా తీసుకురాలేదని, పాలమూరు-రంగారెడ్డి కెనాల్ పనులపై 90 శాతం పూర్తయ్యాయంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీపీఆర్ బడ్జెట్‌లో సగం కూడా ఖర్చు చేయకుండా 90 శాతం పనులు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. భూబకాసురుల విషయంలో హైడ్రా ఒక హిట్లర్‌లా పనిచేస్తుందని స్పష్టం చేశారు. గతంలో తాము హిట్లర్ కంటే కఠినంగా ఉంటామని కేసీఆర్ అన్నప్పుడు స్పందించని కేటీఆర్... ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి అదే మాట అంటే ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని యెన్నం చురకలంటించారు.

## ఎబోలాపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి అప్రమత్తం

-**మొదటిపేజీ తరువాయి** : విదేశీ ప్రయాణికులతో కమ్యూనికేషన్ సులువుగా ఉండేందుకు ఎయిర్‌పోర్ట్‌లో ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషలు తెలిసిన సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం హెల్త్, పోలీస్, ఎయిర్‌పోర్ట్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం లేదా తప్పుడు అడ్రస్‌లు ఇచ్చే ప్రయాణికులపై ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నమోదైన ఇద్దరు అనుమానితులకు ఎబోలా నెగెటివ్ వచ్చిందని, అయితే నిర్ధారణ కోసం మరోసారి నమూనాలను పరీక్షకు పంపామని మంత్రి తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం గాంధీ ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డులను సిద్ధం చేశామన్నారు. సీసీఎంబీకి టెస్టింగ్ కిట్లు అందాయని, పరీక్షలు కూడా ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని... కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## సీఎం రేవంత్ హిట్లర్ కన్నా ఎక్కువ..

-**మొదటిపేజీ తరువాయి** : రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమె ఫైర్ అయ్యారు. తాలిబాన్ లు ఆడబిడ్డలకు చదువు దూరం చేశారని.. అదే తరహాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ స్కూళ్లను మూసేసి ఆడపిల్లలు, పేదలకు చదువులు అందకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. 27 వేల స్కూళ్లలో పని చేస్తున్న 3 లక్షలకు పైగా ప్రభుత్వ టీచర్లను ఏం చేస్తారో చెప్పాలని నిలదీశారు. క్రమేణ విద్యను పేదలకు దూరం చేసి ప్రైవేటీకరించడానికి సీఎం తెరతీస్తున్నారని అన్నారు. విద్యాశాఖపై రేవంత్ రెడ్డి పట్టు కోల్పోయారని అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి మొదలు కొని హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు అన్నింటా వైఫల్యాలేనని ఎద్దేవా చేశారు. విద్యాశాఖను రేవంత్ రెడ్డి సర్కస్ లెక్క మార్చేసిండని అన్నారు. ఈ ఏడాది నుంచే ఇంటర్మీడియట్ ఉండదు.. ప్లస్ 2 విధానం తెస్తానని సీఎం ప్రకటించిన మరుసటి రోజే ఇంటర్ బోర్డు అడ్మిషన్లకు నోటిఫికేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు. జూనియర్ కాలేజీలు ప్రారంభం అయి వారం రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు అఫిలియేషన్ లు ఇవ్వలేదన్నారు. డిగ్రీ అడ్మిషన్లను గందరగోళంగా మార్చేశారని అన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కొన్ని కోర్సులను సిఫార్సు చేస్తే.. హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ మరికొన్ని కోర్సులు రిఫర్ చేసిందని, వాటిలో ఏ ఒక్క కోర్సుకు కూడా యూనివర్సిటీలు అప్రూవల్ ఇవ్వలేదని తెలిపారు. అయినా దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

## మరో రెండుమూడు రోజుల్లో తెలంగాణలోకి 'నైరుతి'

-**మొదటిపేజీ తరువాయి** : తీవ్రమైన ఎండలు, పొడి వాతావరణంతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు, రైతులకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. మరికొన్ని రోజుల్లోనే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నట్లు వాతావరణ శాస్త్రవేత్తలు తాజాగా అంచనా వేశారు. ఈ నెల 10 నుంచి 12 మధ్య ఇవి తెలంగాణను తాకే అవకాశం ఉంది. ఈశాన్య అరేబియా సముద్రం, ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన రెండు తుపాను ఆవర్తనాలు ఈ రుతుపవనాల కదలికకు సానుకూలంగా మారాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు జూన్ 4న కేరళ తీరాన్ని తాకాయి. సాధారణంగా జూన్ 1 నాటికే రావాల్సిన రుతుపవనాలు ఈసారి మూడు రోజులు ఆలస్యంగా ప్రవేశించాయి. ప్రస్తుతం ఇవి తీరప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల గుండా వేగంగా ముందుకు సాగుతున్నాయి. దక్కన్ పీఠభూమిలో ఉన్న తెలంగాణ ప్రస్తుతం ఈ రుతుపవనాల రాక కోసం సిద్ధంగా ఉంది.

**వాతావరణ మార్పులు.. వర్ష సూచన**

రుతుపవనాల ద్రోణి వెంబడి ఏర్పడిన ఈ రెండు తుపాను ఆవర్తనాల వల్ల అరేబియా సముద్రం నుంచి తేమతో కూడిన గాలులు ఈశాన్య దిశగా కదులుతున్నాయి. అదే సమయంలో బంగాళాఖాతంలో ఉన్న ఆవర్తనం చుట్టుపక్కల గాలిని తన వైపునకు లాక్కుంటోంది.

## తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ పై సస్పెన్షన్ వేటు


**తెలంగాణ పత్రిక:** తెలంగాణ రెవెన్యూ శాఖలో భారీ భూ దందాలు, అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. 2013-18 మధ్య హౌసింగ్ బోర్డులో భూసేకరణ అధికారిగా పనిచేసిన సమయంలో రాము నాయక్ పలు అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పరిశీలన చేస్తుండగా ఈ లీలలు బయటపడ్డాయి. బహిరంగ మార్కెట్లో గజం రూ.2 లక్షలకు పైగా పలికే హైకోర్టు సమీపంలోని హౌసింగ్ బోర్డు స్థలాన్ని, గతంలో తొలగించబడిన వర్క్ ఇన్‌స్పెక్టర్ భార్య పేరిట 2018లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు. దీనికి సహకరించిన నాటి చార్మినార్ సబ్ రిజిస్ట్రార్‌పైనా విచారణకు ఆదేశించారు. విజయ్‌నగర్ కాలనీ, లక్ష్మిగూడ సహా పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాలను అక్రమంగా బదిలీ చేసినట్లు రాము నాయక్‌పై 2017 నుంచి కేసులు ఉన్నాయి. ఈ దందాకు సహకరించిన సూపరింటెండెంట్ వివేకానంద్‌ను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించగా, మరో సూపరింటెండెంట్ బోనా నాయక్‌ను సస్పెండ్ చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని మంత్రి హెచ్చరించారు.

# నక్ష సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**
**-వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక





నక్ష (నేషనల్ జియో స్పాషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబీటెషన్స్) సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. నక్ష సర్వే పురోగతి తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ మాట్లాడి.. సర్వే ఎక్కడి వరకు పూర్తి చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. కేంద్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నక్ష కింద దేశంలోని 150 అర్బన్ లోకల్ బాడీస్ ను ఎంపిక చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీలు ఎంపిక చేశారని తెలిపారు. జూలై నెలాఖరులోగా మొత్తం సర్వే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పకడ్బందీగా పూర్తి చేయిస్తాం వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష కార్యక్రమం కింద ఐదు విలీన గ్రామాల్లో కలిపి మొత్తం 307 బ్లాక్స్ ఉన్నాయని, ఇప్పటి వరకు 49 పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 14, 984 ఇండ్లు ఉండగా, 6707 ఇండ్ల సర్వే పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు పకడ్బందీగా పూర్తి చేయిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, టీపీఓ అన్సార్ తదితరులు ఉన్నారు.

# హరీష్ రావు మాటలు అన్ని అబద్ధాలే

**-రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత మీకు లేదు..**
**-రైతన్నలకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది..**
**-ఇచ్చిన హామీలకు మేము కట్టుబడి ఉన్నాం..**
**-వరి వేస్తే ఉరే అన్న మీరు రైతుల గురించి మాట్లాడుతున్నారా..**
**-రైతు పక్షపాతి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-కేసీఆర్ కుటుంబం అబద్ధాల మాటల్లో దిట్టా..**
**-రానున్న కాలంలో కాంగ్రెస్ దే అధికారం**
**-రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి.**
**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 08 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమీక్షా సమావేశం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు నిర్వహించారు. మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు మాట్లాడుతూ. సీనియర్ శాసనసభ్యుడిగా ఉన్న హరీష్ రావు మాట్లాడే మాటలన్నీ అబద్ధాలే అని నిన్న ఆదివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాటలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు తీవ్రంగా ఖండించారు. అబద్ధాలను పదే పది చెప్పి నిజం చేసే దిశగా హరీష్ రావు వ్యవహరిస్తున్నారని వారి కల్లబొల్లి మాటలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు ప్రెస్టేషన్ ఫీల్ అవుతున్నారని గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయకుండా రైతన్నలను బ్యాంకులో డిఫాల్టర్లుగా మిగిల్చారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నలకు వరంగల్ డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతన్నలకు అండగా నిలబడ్డామని గుర్తు చేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరే అన్న బిఆర్ఎస్ పార్టీ వారు రైతు సంక్షేమం గురించి మాట్లా డుతుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ యాసంగి సీజన్లో కేంద్ర ప్రభుత్వం 51 లక్షల టన్ను ల కొనుగోలుకు అనుమతులు ఇస్తే మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 70 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యాన్ని కొనుగోలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ సీజన్లో రాష్ట్రంలో మొక్కజొన్న పంట అధికంగా పండినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అనుమతులు ఇవ్వకపోయినా తమ ప్రభుత్వం సుమారు 3500 కోట్ల బడ్జెట్ కేటాయించి మక్కలను కొనుగోలు చేశామని ఆ డబ్బులు కూడా రైతుల ఖాతాల్లో జమ చేశామని ఇవన్నీ హరీష్ రావు కి కనబడటం లేదా అని విమర్శించారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఇక నైనా అబద్దాల మాటలు మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ లాగ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు పండించిన పంటలో గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి రెండు రోజుల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు పది కిలోల వరకు కోతలు విధించి వారి నడ్డి విరిచారని గుర్తు చేశారు. హరీష్ రావు ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ఉందని అంటుంటే విడ్డూరంగా ఉందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎ ఒక్క మంత్రి కూడా కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదని మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని గత కొన్ని రోజుల క్రితమే పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దకలవల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మేము అందరూ కలిసి సందర్శించడం జరిగిందని కొనుగోళ్ల గురించి సమీక్షా సమావేశం కూడా నిర్వహించడం జరిగిందని ఇవన్నీ బిఆర్ఎస్ నాయకుల కళ్ళకు కనబడడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తానే ఇంజనీర్ గా, హరీష్ రావు అసిస్టెంట్ ఇంజనీర్ గా వ్యవహరించి లక్ష కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే అది చివరికి కూలేశ్వరం అయిందని విమర్శించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కట్టిన ఎల్లంపల్లి ప్రాజెక్టు గానీ జూరాల ప్రాజెక్టు గానీ కడెం ప్రాజెక్టు గానీ మరియు ఇతర ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరకుండా ఉన్నాయని ఇవి చాలావ కాంగ్రెస్ పార్టీ నిబద్ధత గురించి అని అన్నారు. ఇకనైనా కేసీఆర్ వారి కుటుంబ సభ్యులు అబద్దాల మాటలు మానుకొని అవసరమైతే హుందాగా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని సూచనలు చేశారు.ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**-అపరెల్ పార్క్, గోదాముల్లో అన్ లోడింగ్ వేగవంతంగా పూర్తి చేయాలి**
**-ఎక్కడైనా తడిసిన ధాన్యం ఉంటే రైస్ మిల్లులకు తరలించాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక



జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సోమవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాములకు ధాన్యం తరలించేందుకు అవసరమైన వాహనాలను సమకూర్చాలని, కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయిన కేంద్రాల నుంచి హమాలీలను అన్ లోడింగ్ కు వినియోగించాలని సూచించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. వర్షంతో జిల్లాలో ఎక్కడైనా ధాన్యం తడిసి ఉంటే వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## శివాలయంలో రైతుల పూజలు



ముధోల్:08జూన్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని మహాలక్ష్మి గల్లీకి చెందిన రైతులు మృగ శిర కార్తె పురస్కరించుకొని సోమవారం శ్రీ పశుపతినాథ్ ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజలను చేశారు.ఆలయ పూజారి ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో శివలింగానికి బిల్వర్చన, పాలు, నెయ్యి, పువ్వులతో అలంకరించి అభిషేక పుజాలను చేశారు. ఈ యేడు వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలు పుష్కలంగా పండాలని రైతులు శివలింగానికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఆచార్య జయశంకర్ - బడిబాట



చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 8

చండూరు మున్సిపాలిటీలో సోమవారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా చండూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం చేశారు. చండూరు మున్సిపాలిటీ 4, 5 వార్డులలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొని ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఏ కోటీశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ చండూర్ హై స్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మారబోతుందని సకల సౌకర్యాలతో విద్యార్థుల అభివృద్ధి నిమిత్తం పనిచేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుడు బొమ్మరబోయిన చందు , గంట వెంకటేశం,సతీష్,రాజు, వీరేశం, పాఠశాలలో ఉన్న వసతులను వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు.

## వెల్దుర్తిలో భారీ వర్షం

**చాకలి కాలనీ జలమయం**





వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 08 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చాకలి కాలనీ పూర్తిగా జలమయమైంది. కురిసిన వర్షంతో కాలనీలోని రహదారులు, ఇళ్ల ముందు భాగాలు నీటితో నిండిపోయాయి. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు కాలనీలోనే నిలిచిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి కూడా ఇబ్బంది పడిన పరిస్థితి నెలకొంది. నీరు నిల్వ ఉండటంతో దోమల వ్యాప్తి పెరిగి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపించారు. తక్షణమే నిల్వ నీటిని తొలగించి, కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు గ్రామ పంచాయతీ మరియు సంబంధిత అధికారులను కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కాలనీ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన


## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



ముధోల్:08జూన్(తెలంగాణ పత్రిక)

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా సోమవారం మండలంలోని తరోడ గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ..గ్రామాల్లో ఉన్న యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి మంచి భవిష్యత్తు ను నాశనం చేసుకోవడం జరుగు తుందని సూచించారు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగా లను సాధించాలన్నారు.తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడ దన్నారు. మద్యం సేవించి వాహనా లు నడపకూడదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.ఏవో రచన మాట్లాడుతూ రైతులు ఆరు తడి పంటలను వేసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో రైతులు పంట పొలాల్లో నాణ్యమైన విత్తనాలను విత్తనాలన్నారు.అదే విధంగా ఎంపీడీవో లవ కుమార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని వర్షాకాలం కావడంతో రోగాల బారిన పడకుండా జాగ్రత్తల ను పాటించాలన్నారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ అరిపొద్దిన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

-సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: ఎంపీడీవో శ్రీధర్



తానూర్:08జూన్( తెలంగాణ పత్రిక)

వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ సూచించారు. పరిసరాల పరిశుభ్రత తో రోగాలు రావని తెలిపారు. సురక్షిత మంచినీటి తీసుకోవడం ద్వారా సీజనల్ గా వచ్చే అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం తానూర్ సర్పంచ్ సుగంధ అధ్యక్షత న ఏర్పాటుచేసిన గ్రామసభ లో అవగాహన కల్పించారు. వర్షాకాలం సున్నద్ధత ఘన వ్యర్థాల నిర్వాహణ, జల సంరక్షణ, వనమహోత్సవం, వరదల నిర్వహణ,తడి,పొడిచెత్తపై, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫారుక్, ఎస్సై షేక్ జుబేర్ , వార్డు సభ్యులు, కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యుత్ సిబ్బంది, వ్యవసాయ అధికారులు , వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపల్లి అంబేద్కర్ యూత్‌కు క్రికెట్ కిట్ బహుకరణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం అనంతపల్లి గ్రామంలోని అంబేద్కర్ యూత్ సభ్యులకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి, అనంతపల్లి ముద్దుబిడ్డ శ్రీ బైరి గంగామహి రూ. 10,000 విలువైన క్రికెట్ కిట్‌ను బహుకరించారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, క్రీడలను ప్రోత్సహించడం లక్ష్యంగా అందించిన ఈ సహాయంపై అంబేద్కర్ యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బైరి గంగామహికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ప్రేమ్, బూరుగు ప్రవీణ్ కుమార్, పర్స వేణు, దొమ్మటి నరేష్, గంగాధర్ నరేష్, మల్లరపు గణేష్, తుంగపల్లి శ్రవణ్‌తో పాటు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కండ్లపెల్లి గుట్ట మైనింగ్‌పై గ్రామస్థుల ఆందోళన

-మైనింగ్ నిలిపివేయాలని డిమాండ్...ప్రజావాణిలో వినతి...!

జగిత్యాల జిల్లా,(తెలంగాణ పత్రిక) జూన్ 8.

జగిత్యాల అర్బన్ మండలం కండ్లపెల్లి గ్రామంలో ఉన్న రెండు గుట్టల్లో ఒక గుట్టను ఇప్పటికే మోడల్ స్కూల్‌కు కేటాయించగా,మిగిలి ఉన్న ఒక్క గుట్టను మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించడంపై గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.గ్రామ ప్రజల అంగీకారం లేకుండానే మిగిలిన ఒక్క గుట్టను మైనింగ్‌కు ఇచ్చారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ గుట్ట పోతే గ్రామ ప్రజల జీవనోపాధి దెబ్బతింటుందని, రోజువారీ కూలీ




పనులు చేసుకునే వారికి ఉపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుట్టపై అనేక రకాల పక్షులు,వృక్షాలు ఉన్నాయని,మైనింగ్ చేపడితే పర్యావరణం దెబ్బతిని ఊరికి కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. అలాగే గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన మట్టిని తీసుకునే అవకాశం కూడా లేకుండా పోతుందని తెలిపారు. ప్రజావాణిలో వినతి ఈ సమస్యపై గ్రామ ప్రజలు ఇప్పటికే ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. మైనింగ్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, కండ్లపెల్లి గ్రామంలోని మిగిలిన ఒకే ఒక్క గుట్టలో మైనింగ్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# పర్యావరణ వారోత్సవముల వార్డు సభలు

చందూర్ తెలంగాణ పత్రిక జూన్ 8

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవము కార్యక్రమములో భాగంగా చందూరు మున్సిపాలిటీలో వార్డు సభలను 1వ & 7వ వార్డులు లింగమయ్య గుడి, 4వ & 5వ వార్డులు అంగడిపేట మల్లన్న గుడి దగ్గర 3వ వార్డు లకినేనిగూడెం రామాలయం వద్ద సంబంధిత వార్డు కౌన్సిలర్స్ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, అంగడిపేట వార్డు సభలో మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో ప్రతి పేదవాడు లబ్ది పొందేలా చూస్తామని చూస్తామని తెలియజేసారు. వార్డు పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత అని ఆయన గుర్తుచేసారు. తాగునీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, డ్రైన్ శుభ్రత, రహదారుల నిర్వహణ, వీధి





దీపాల సక్రమ నిర్వహణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిరంతరం కృషి చేస్తామని అలాగే చందూరు పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజలు అందరు సహకరించాలని ఆయన కోరారు. సంబంధిత వార్డు సభలలో ఆయా వార్డు కౌన్సిలర్స్ మాట్లాడుతూ, వార్డు పరిశుభ్రత ప్రజలకు కావాల్సిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, రాబోవు వర్షాకాలమును దృష్టిలో ఉంచుకొని వార్డులలో కంపచెట్ల తొలగింపు, విధిదీపాల ఏర్పాటు పూర్తి చేస్తామని తెలియజేశారు. అలాగే కాలువల్లో చెత్త వేయకూడదు అని, ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో భాద్యతగా ఉండాలని, భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మవెంకన్న, మున్సిపల్ మేనేజర్ జి. రాములు,కో-ఆప్షన్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ వారోత్సవముల వార్డు సభలు





చందూర్ తెలంగాణ పత్రిక జూన్ 8

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవము కార్యక్రమములో భాగంగా చందూరు మున్సిపాలిటీలో వార్డు సభలను 1వ & 7వ వార్డులు లింగమయ్య గుడి, 4వ & 5వ వార్డులు అంగడిపేట మల్లన్న గుడి దగ్గర 3వ వార్డు లకినేనిగూడెం రామాలయం వద్ద సంబంధిత వార్డు కౌన్సిలర్స్ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, అంగడిపేట వార్డు సభలో మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు జాబితా లో ప్రతి పేదవాడు లబ్ది పొందేలా చూస్తామని చూస్తామని తెలియజేసారు. వార్డు పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత అని ఆయన గుర్తుచేసారు. తాగునీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, డ్రైన్ శుభ్రత, రహదారుల నిర్వహణ, వీధి దీపాల సక్రమ నిర్వహణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిరంతరం కృషి చేస్తామని అలాగే చందూరు పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజలు అందరు సహకరించాలని ఆయన కోరారు. సంబంధిత వార్డు సభలలో ఆయా వార్డు కౌన్సిలర్స్ మాట్లాడుతూ, వార్డు పరిశుభ్రత ప్రజలకు కావాల్సిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, రాబోవు వర్షాకాలమును దృష్టిలో ఉంచుకొని వార్డులలో కంప చెట్ల తొలగింపు, విధిదీపాల ఏర్పాటు పూర్తి చేస్తామని తెలియజేశారు. అలాగే కాలువల్లో చెత్త వేయకూడదు అని, ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో భాద్య తగా ఉండాలని, భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మవెంకన్న, మున్సిపల్ మేనేజర్ జి. రాములు, కో-ఆప్షన్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం

-ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 8

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకు న్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శక ంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరి ంచగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లో పాలు లేకుండా



చూడాలని స్పష్టం చేశారు.ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్నా మని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయి పరిశీలన చేసి తక్షణ స్పందన అందిస్తున్నామని పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కాపాడుకుందాం

-ఇంటింటికి మొక్కలు పెంచుదాం ఖాజాపూర్ ప్రత్యేక గ్రామసభలో
-డీఎల్ పి ఓ సురేష్ బాబు

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట (తెలంగాణ పత్రిక )
జూన్ 8



ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం జరుగుతాయని గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి రండని డి ఎల్ పి ఓ సురేష్ బాబు మండల ప్రత్యేక అధికారి జి షా అన్నారు. సోమవారం చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ , గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలలో హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని, మురికి కాలువల నుశుభ్రపరచడం, పిచ్చిమొక్కలనుతొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం, తడి, పొడి, శానిటరీ ,గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓట రు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామ సర్పంచ్ బాలస్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ సహకరిస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ వ్యవసాయ అధికారి శేఖర్ ప్రధానోపాధ్యాయుడు యాదగిరి సర్పంచ్ మన్నే బాలస్వామి, ఉప సర్పంచ్ పెద్ద అక్బర్ నరేష్,దేవేందర్ పాలకవర్గ సభ్యులు మరియు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు ఫీల్డ్ అసిస్టెంట్ కారోబార్ జగన్ గ్రామస్తులు వినయ్ గౌడ్ డీలర్ స్వామి లేకత్ పాల్గొన్నారు

# అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు

– సనాదుల బాలపోచయ్య, నంగునూరు సర్పంచి

నంగునూరు, జూన్ 8(తెలంగాణ పత్రిక):



వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు నంగునూరు సర్పంచి సనాదుల బాలపోచయ్య తెలిపారు. ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రత్యేక గ్రామసభను సర్పంచి సనాదుల బాల పోచయ్య అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, వ్యవసాయ యభివృద్ధి, విద్యా ప్రోత్సాహం తదితర అంశాలపై సభలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచి సనాదుల బాల పోచయ్య వర్షాకాలంలో గ్రామ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు డ్రై డే--ఫ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. తాగునీటి వనరుల సంరక్షణ, క్లోరినేషన్, మురికి కాలువల శుభ్రత, శానిటేషన్ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)పై ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు పంట మార్పిడి విధానాలను పాటించి దిగుబడులు పెంచుకోవాలని చెప్పారు. పంటల వ్యర్థ పదార్థాలను పొలాల్లో కాల్చకుండా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు సహకరించాలని కోరారు. నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తిరామస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పయ్యావుల లింగం, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నితిశ్ కుమార్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న... ఎమ్మెల్యే బిఎల్ఆర్

-గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లపుడు నియోజకవర్గ
-ప్రజలపై ఉండాలి:.. ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 8:(తెలంగాణ పత్రిక):-





సంస్కృతి సాంప్రదాయాలకు జాతరలు ప్రతీకలు యాదవుల ఆరాధ్య దైవం లక్ష్మీ స్వరూపిణి అయిన శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామంలో మరియు దామరచర్ల మండలం తాళ్ళవీరప్ప గూడెం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరుగుతున్న గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలకు ఆయన విచ్చేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి యాదవ సంఘం పెద్దలు, అర్చకులు,పూర్ణకుంభంతో మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గంగమ్మ తల్లిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ తల్లిలి ప్రజల ఆరాధ్య దైవం. ఆ తల్లి కర్నాకటాక్షంతో మన నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, కరువు కాటకాలు తొలిగి గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాను. మన సంస్కృతి, సాంప్రదాయాలను, ఐక్యతను కాపాడటంలో ఇటువంటి జాతరలు ఎంతో తోడ్పడతాయి. యాదవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఈ జాతరను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, యాదవుల సంక్షేమానికి నా వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, యాదవ సంఘం ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన





-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 08:

ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.డి. సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూపల్లి గ్రామంలో అక్రమంగా మట్టి తరలింపు



జూన్ 8 తెలంగాణ పత్రిక చారకొండ:

చారకొండ మండలం జూపల్లి శివారులో చింతచెరువు నుండి అక్రమంగా నల్లమట్టిని తవ్వి టిప్పర్ల ద్వారా ఇటుకల తయారీకి తరలిస్తు న్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజులుగా రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. సమీప రైతులు గమనించి అక్రమమ మట్టి తరలింపు పై వంద నెంబర్ కు డయల్ చేశారు. సోమవారం ఏకంగా పట్టపగలే జెసిబి,టిప్పర్ల ద్వారా ఇటుకల తయారీకి మట్టిని తరలిస్తున్నారు. రైతులు గ్రామస్తులు మట్టిని తరలించవద్దని అడ్డుకొని ఆందోళన చేశారు. రైతులు చారకొండ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని అక్రమంగా మట్టి తరలింపును నిలిపివేశారు. అనుమతులు ఉంటేనే మట్టిన తరలించాలని ఇక్కడి నుండి వాహనాలను పోలీసులు పంపించారు. సందర్భంగా రైతులు చెరువులో మట్టి తవ్వడం వల్ల పొలాలకు ముప్పు ఉంటుందని,చెరువులో అధిక లోతులో తవ్వకాలు జరపడం వల్ల సమీపంలోని వ్యవసాయ భూములు కోతకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ తవ్వకాలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అగ్నివీర్‌గా ఎంపికైన అన్నదమ్ములకు ఘన సన్మానం



ఇల్లంతకుంట జూన్ 8 తెలంగాణ పత్రిక

పేదరికాన్ని జయించి అగ్నివీర్‌గా ఎంపికైన ఓదెల ఆనంద్, శివ అనే అన్నదమ్ములను అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.రోజూ కుట్టుమిషన్ కూలీ చేస్తే కానీ పూట గడవని ఓదెల లక్ష్మణ్, అనిత దంపతుల కుమారులైన వీరిద్దరూ చిన్నప్పటి నుంచి కష్టం చూస్తూ పెరిగారు. తాజాగా విడుదలైన అగ్నివీర్ నోటిఫికేషన్‌కు రేయింబవళ్లు కష్టపడి చదివి ఖాకీ యూనిఫామ్ సాధించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బండారి నర్సయ్య మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణ ఉంటే పేదరికం అడ్డు కాదని వీరు నిరూపించారన్నారు. యువత మత్తు, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వైపు వెళ్లకుండా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కునబోయిన బాలరాజు, కోశాధికారి సత్యనారాయణ గౌడ్, పీఆర్వో రాజ ఎల్లయ్య, మీడియా సెల్ దయ్యాల సురేష్, పర్ష ఐలయ్య, కోహెడ భాస్కర్ గౌడ్, మొగిళ్ల బాబు, అంతటి తిరుపతి, మహేష్, దినేష్, మేకల ఐలయ్య, సతీష్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మృతి చెందిన మృతుడి కుటుంబానికి పరామర్శ

-50 కేజీల బియ్యం అందజేత
-గాజుల గట్టు గ్రామ సర్పంచ్ బట్టు మౌనిక సుధీర్

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 08.(తెలంగాణ పత్రిక):-



గూడూరు మండల కేంద్రం పరిధిలోని గాజులగట్టు గ్రామంలోని పాటిమీదిగూడెశీ లో వడదెబ్బతో మృతి చెందిన, సంగెపు కుమార స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గ్రామ సర్పంచ్ బట్టు మౌనిక సుధీర్. తదానంతరం వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. వారితో పాటుగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలికట్టి వెంకన్న గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ రవి, వార్డు సభ్యులు కామగాని లత శ్రీనివాస్ గౌడ్, వాసం రమ, పెనుక వెంకన్న, మాజీ సర్పంచ్ వసంత రమేష్, మండల బ్లాక్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు కామాగిని చంద్రమౌళి గౌడ్, మండల ఉపఅధ్యక్షుడు గుర్రం సుదర్శన్ గౌడ్, యూత్ అధ్యక్షుడు శ్రీరాముల సాయి, ఎలికట్టి కార్తీక్ గౌడ్, ఎండీ. మాలిపాషా, ఎండీ. జావీద్, సమ్మెట రాజకుమార్ గౌడ్, చింత నరేష్, బురగాని యాకాంబ్రం గౌడ్, సంగెపు రవి, బోడ భద్రు, సౌట నర్సయ్య, మట్టవాడ కృష్ణ, కోరే గౌరయ్య, కాలే విక్రమ్ లు పాల్గొన్నారు. గ్రామ సోషల్ మీడియా కాయితోజ్ శ్రీనివాస్

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 8

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు,జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 104 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు స్కూలు ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 8

జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టుల ప్రతినిధులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజానికి సమాచారాన్ని అందిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. తక్కువ ఆదాయంతో పనిచేస్తున్న కొంతమంది జర్నలిస్టులు తమ పిల్లలకు విద్యా ఖర్చులను భరించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి పలు సమస్యలు,పెండింగ్ డిమాండ్లను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## డి.ఎస్.పి ని సన్మానించిన వాసవి క్లబ్ ఓల్డ్ టీం

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 8:(తెలంగాణ పత్రిక):-

గత 10 సంవత్సరాలనుండి ఆర్టీసీ బస్సు స్టాండ్ ఆవరణలో డి యం రామ్మోహన్ సహకారం తో ఆర్టీసీ పోలీస్ వారి ఆధ్వర్యంలో సేవారత్న అవార్డు గ్రహీత ఐపీసీ మిర్యాల శత్రయ్య అధ్యక్షతన ప్రతి రోజూ 8000మందికి కూల్ మినరల్ పూరీఫెడ్ వాటర్ పంపిణి మరియు వేసవి కాలంలో ట్రాఫిక్ పోలీస్ లు ఎండనక, వాన వాననక, పగలనక, రాత్రి అనక విధి నిర్వహణ చేస్తూ ట్రాఫిక్ కంట్రోల్ చేస్తూన పోలీస్ లు డి.ఎస్.పి రాజశేఖర్ రాజ్ కి సన్మానం చేసినం మరియు ట్రాఫిక్ పోలీసుల కు, ×× టౌన్ సి .ఐ . సోమ నర్సయ్య కి, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఫస్ట్ ప్రెసిడెంట్ మంచుకొండ శ్రీనివాస్, గ్రేటర్ సెక్రటరీ బచ్చు ఆదినారాయణ, కోశాధికారి కందుకూరి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గుండా మల్లయ్య, గోనుగుంట్ల జనార్దన్, రంగా శ్రీనివాస్, గుండా శ్యాం సుందర్, జాయింట్ సెక్రటరీ రాయిని లవకుమార్, కుశకుమార్, మాశెట్టి ఉపేందర్ మరియు వాసవి క్లబ్ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం అందించాలి





-జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూన్ 08:

ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు అందించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 64 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 20, పెన్షన్లకు 17, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్ రావు, డీఆర్ఓ రవి కుమార్, ఆర్డీఓ కృష్ణవేణి, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 8

ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా, ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణ వ్యవస్థను, వృక్షజాలాన్ని, జంతుజాలాన్ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్,కాలుష్య వ్యర్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.మన నిర్లక్ష్యం వల్ల తాగే నీరు, పీల్చే గాలి, తినే తిండి కలుషితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ,ఈ పరిస్థితిని మార్చడానికి ప్రతి ఇల్లూ ఒక పునాదిగా మారాలని కోరారు. ఇళ్ల నుండి వచ్చే వ్యర్థాలను రోడ్లపై వేయకుండా తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు,హానికరమైన కెమికల్ వ్యర్థాలుగా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని స్పష్టం చేశారు.?వంటగది వ్యర్థాలైన తడి చెత్త ద్వారా మేలైన ఎరువుల తయారీ జరుగుతుందని, ప్లాస్టిక్,పేపర్ల వంటి పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపవచ్చని వివరించారు. చిన్నపిల్లల డైపర్లు, ప్యాడ్ల వంటి శానిటరీ వ్యర్థాలను, అలాగే బ్యాటరీలు, కెమికల్ బాటిళ్ల వంటి ప్రమాదకర వ్యర్థాలను విడిగా ఇవ్వడం ద్వారా పారిశుధ్య కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పట్టణంలోని 10 నుండి 15 వార్డులలో సరికొత్త 4 డబ్బాల చెత్త సేకరణ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. మనం కలిపి ఇచ్చే చెత్త వలన డబుల్ బెడ్ రూమ్ సముదాయాల వాసులకు ఇబ్బందులు ఏర్పడుతాయని, ప్రజలు సహకరించాలని కోరారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ సముదాయాల వద్ద ప్రైమరీ స్కూల్, హెల్త్ సెంటర్ మొదలైనవి ప్రారంభించుకోవడం జరిగిందని, ఈ నెలలోనే మంత్రి చేతుల మీదుగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పిల్లలు గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఎలాంటి సమస్య ఉన్నా పోలీస్ అధికారులకు సమాచారం అందిస్తే, వివరాలు గోప్యంగా ఉంచి కౌన్సిలింగ్ ద్వారా నివారణ చర్యలు చేపడతారని తెలిపారు. భావి తరాలను మంచిగా కాపాడుకునే దిశగా అడుగులు వేయాలని, ప్రజలందరూ సహకరించినప్పుడే అభివృద్ధి సాధ్యమని కొనియాడారు.మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డు సభల ముఖ్య ఉద్దేశం ప్రజల వద్దకే పాలనను తీసుకురావడమేనని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందస్తుగా డ్రైనేజీల క్లీనింగ్, దోమల నివారణ చర్యలు,వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని తెలిపారు.18 ఏళ్లు నిండిన అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను అందజేస్తున్నామని, వార్డు సభల లో ప్రజల నుంచి వచ్చిన వినతులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సిఐ కరుణాకర్, నాయకులు,వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మహిళలు, వార్డు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు కోసం బడిబాట కార్యక్రమాన్ని క్రమబద్ధీకరించడం

-ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐటీడీఏ ఏటూరునగరం శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూన్ 08:.

ఐటీడీఏ ఏటూరునగరం ప్రాజెక్ట్ ఆఫీసర్ గారు, బడిబాట కార్యక్రమంపై డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు, సహాయ గిరిజన అభివృద్ధి అధికారులు, అకడమిక్ మానిటరింగ్ అధికారులు మరియు పాఠశాల రిసోర్స్ పర్సన్‌లతో గూగుల్ మీట్ నిర్వహించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ తెలిపిన ప్రకారం, ఈ నెల జూన్ 15వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకునే నాటికి, అధికారులు తమతో పాటు ప్రతి ఉపాధ్యాయుడిని పంపిస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థలలో కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రతి విద్యార్థికి కేటాయిస్తున్న ఖర్చు, మరియు సున్నా నమోదు ఉన్న గిరిజన సంక్షేమ సంస్థలలో విద్యార్థులను చేర్పించేందుకు వారి బాగోగులు చూసుకునే సామర్థ్యం గురించి అవగాహన కల్పించడానికి ఇంటింటికీ వెళ్లాలి. అంతేకాకుండా, కనీస సౌకర్యాలైన తాగునీరు, పారిశుధ్యం మరియు మరుగుదొడ్ల నిర్వహణ సరిగ్గా పునరుద్ధరించబడ్డాయని నిర్ధారించుకోవడానికి డీడీలు మరియు డీటీడీఓలు ప్రధానోపాధ్యాయులు మరియు హాస్టల్ సంక్షేమ అధికారులతో సమావేశాలు నిర్వహించాలి. నిబంధనల పాటింపును వెంటనే నివేదించాలి. ఇంకా, గిరిజన సంక్షేమ సంస్థలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నచోట, అదనపు ఉపాధ్యాయులు పనిచేస్తున్న చోట అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలి. ఇంకా, సమావేశంలో పాల్గొన్న ప్రతి అధికారి నుండి క్షేత్ర పర్యటనలు మరియు విద్యార్థుల నమోదు యొక్క రోజువారీ పురోగతిపై అభిప్రాయాలు స్వీకరించడం జరిగింది. ఈ సమావేశంలో ఏటూరునగరం మరియు మహబూబాబాద్ డిప్యూటీ డైరెక్టర్లు ఎం. ఫిరంగి మరియు జి. దేశీరామ్, వరంగల్ మరియు హనుమకొండ, జనగావ్ ఉ భూపాలపల్లి జిల్లాల గిరిజన అభివృద్ధి అధికారులు నారాయణ రెడ్డి మరియు జి. నాగసాగర్, ఏటూరునగరం, ములుగు, హనుమకొండ, కొత్తగూడ మరియు మహబూబాబాద్ సహాయ గిరిజన అభివృద్ధి అధికారులు అజయ్, పి. శివ కృష్ణ, శ్రీమతి హసీనా, ఉపేందర్, ఏటూరునగరం, మహబూబాబాద్ మరియు హనుమకొండ, జనగావ్, భూపాలపల్లి విద్యా పర్యవేక్షణ అధికారులు కె. రవీందర్ ఉ వాగ్యా, బి. రాములు మరియు ఎం. శ్రీనివాస్ మరియు ఐటీడీఏ జిల్లాల పాఠశాల వనరుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా చందంపేట ను తీర్చిదిద్దుదాం

మెదక్ జిల్లాచిన్న శంకరం పేట (తెలంగాణ పత్రిక)
జూన్ 8



చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో దామోదర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో తడి చెత్త పొడి చెత్త, పై అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. వర్షాకాలం ముందస్తు సన్నద్ధత, వ్యాధుల నిర్వహణ తాగునీటి నిర్వహణ జల సంరక్షణ మన సంరక్షణ మొక్కల పెంపకం ప్రత్యేక హోదా సవరణ పంట మార్పిడి బడిబాట వంటి కార్యక్రమాలు చర్చించారు ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం వెంటనే తరలించాలి

-కొనుగోళ్లలో వేగం పెంచాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు.ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? ఎంత తరలించారో ఆరా తీశారు. ఈ సందర్భంగా వర్షానికి ధాన్యం తడువగా, జిల్లా కలెక్టర్ తేమ యంత్రంతో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తో వెంటనే మాట్లాడి.. లారీలు సమకూర్చాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ



అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోళ్లలో వేగం పెంచాలని, వెంట వెంటనే ధాన్యం తరలించాలని సూచించారు. కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు పంపాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం నిలువలకు అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా



కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, తహసీల్దార్ అబూబాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి లో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి విశిష్ట స్పందన

-సంతోషంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు
-ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తొమ్మిది మంది విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన
-ఉపాధ్యాయులను అభినందించిన
-ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్08 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తల్లిదండ్రులను కలిసి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు అర్చన, జయసుధ, శైలజ, రేణుకా దేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్యతో




పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం అందజే స్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, ఇతర సంక్షేమ పథకాల ప్రయో జనాలు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుతు న్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో పాఠశాల పనిచేస్తోం దన్నారు. గత విద్యా సంవత్సరంలో పాఠశాల పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిందని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అదనపు శిక్షణా కార్యక్రమాలు, సంగీత శిక్షణ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. బడిబాట



కార్యక్రమం ద్వారా ప్రతి బిడ్డను బడికి తీసుకురావడం, పాఠశాల ప్రవేశాలను పెంచడం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించి తొమ్మిది మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి కృషి చేసిన ఉపాధ్యాయులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య అభినందించారు. గ్రామంలోని తల్లిదండ్రు లందరూ తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

# శ్రీ గంగమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలి

-మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 8:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం తాళ్ళవీరప్పగూడెం గ్రామములో కొలువై ఉన్న శ్రీ గంగమ్మ తల్లి జాతరకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పైరు పంటలు సమృద్ధి పండాలని ప్రార్థనలు చేశారు. జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు ఘన స్వాగతం పలికారు అనంతరం భక్తులతో కలిసి



జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడే ఇటువంటి జాతరలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని అన్నారు. గంగమ్మ తల్లి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి.యూసుఫ్, కుందూరు వీరకోటి రెడ్డి, అంగోతు హాతిరాం నాయక్, సైదులు రెడ్డి, సోము సైది రెడ్డి, నబాల సత్యనారాయణ, రాయికింది సైదులు, కొనకంచి సత్యనారాయణ, కొనకంచి నర్సయ్య, కోటయ్య, నల్లబద్ది సైదయ్య, గుగులోతు వీరబాబు, కందుల నాగిరెడ్డి, రామావత్ వినోద్ నాయక్, రఫీ భాయ్,భూక్య రాంబాబు, అనిల్ నాయక్, చంద్రశేఖర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృగశిర కార్తె కవితతో వైరల్‌గా మారిన వికలాంగ కవి ఓదెల నరేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన పుట్టుకతో వికలాంగుడైన ఓదెల నరేష్ తన కవిత్వంతో, సామాజిక సేవా కార్యక్రమాలతో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన నరేష్ డిగ్రీ, ఐటీఐ విద్యను పూర్తి చేసి అనేక కష్టాలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారు.చిన్ననాటి నుంచి వికలాంగత్వంతో పోరాడుతూ వచ్చిన ఆయన, సాహిత్యంపై ఉన్న ఆసక్తితో ఎన్నో కవితలు రచించారు. అలాగే సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా



పాల్గొంటూ ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. ఇటీవల మృగశిర కార్తె సందర్భంగా ఆయన రాసిన కవిత సామా జిక మాధ్యమాల్లో వైర ల్‌గా మారి విస్తృత ఆద రణ పొందింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, మృగ శిర కార్తెతో నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించి వాతావరణం చల్లబడుతు ందని, రైతులు వ్యవసాయ పనులను ఉత్సాహంగా ప్రారంభిస్తారని తన కవితలో పేర్కొ న్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహిం చాలని కూడా సూచించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రులకు తానే ఆధారమని, కుటుంబ పరిస్థితులు అత్యంత క్లిష్టంగా ఉన్నాయని నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తన విద్యార్హతలు, ప్రతిభ, సామాజిక సేవలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కేసుగా గుర్తించి ఏదైనా ప్రభుత్వ శాఖలో ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తనలాంటి వికలాంగులకు ప్రోత్సాహం అందిస్తే సమాజంలో మరింత మంది ప్రతిభావంతులు ముం దుకు వస్తారని, ప్రభుత్వం సానుకూలంగా స్పందిం చాలని ఓదెల నరేష్ కోరారు.

# రాగి తీగల చోరి



-ఘటన స్థలాన్ని పరిశీలించిన ,ఎస్సై షేక్ జుబేర్

తానూర్: 08జూన్ (తెలంగాణ పత్రిక)

మండలం లోని జౌలా(బి) గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చెన్లో ఉన్న రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల నుంచి తీగలను చోరీ చేశారు. ఎస్సై షేక్ జుబేర్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి జౌలా(బి) గ్రామ శివారులో రైతులు బాగడేసంగంనాథ్,సంతోష్ చేన్లో ఉన్న రెండు ట్రాన్స్ఫార్మర్ తొలగించి అందులో ఉన్న రాగి తీగలను ఎత్తుకెళ్లారు. సోమవారం గమనించిన రైతులు పోలీసులకు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఎస్సై షేక్ జుబేర్, విద్యుత్ అధికారి సంజు, ఘటన స్థలానికి చేరుకొని ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించి. క్లూస్ టీమ్ ను రప్పించి ఆధారాలు సేకరించారు. గ్రామాల్లో విద్యుత్ పరికరాలు భద్రత పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిందితులను త్వరలో నే పట్టుకుంటామని ఎస్సై షేక్ జుబేర్ తెలిపారు.

## ఆచార్యప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 8

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం సోమవారంచిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల స్కూల్ డ్రెస్సులు బట్టలు, హోంవర్క్ కాపీలు, ప్రతి క్లాస్కు ఒక తరగతి గది, పతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున బోధిస్తారని, ప్రభుత్వం చే గుర్తింపు పొందిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలకు మీ విద్యార్థులను పంపండి అని ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, ప్రవేశాలు కోసం ఇంటింటికి తిరుగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ విద్యార్థులకు 25 రకాల వస్తువులను అందిస్తారని అందుకే ఖచ్చితంగా విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతున్నాను.

## కామారెడ్డిప్రజావాణిలో 65 దరఖాస్తులు



కామారెడ్డి ,జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మొత్తం 65 దరఖాస్తులు వచ్చాయని, అర్జీదారులు సమర్పించిన వినతులను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్ గిరి, పాండు, జడ్పీ సీఈవోచందర్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే నిర్వహణ: ఎస్పీ మహేష్ బి. గితే



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక

ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు మహేష్ బి. గితే తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 26 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడం, వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని అన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి వినతులు స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫిర్యాదుదారుల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా పెంపొందించే విధంగా పని చేయాలని పేర్కొన్నారు. గ్రీవెన్స్ డేలో అందిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడానికి అవకాశం లభిస్తుందని, అందిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## పెండింగ్ ఫీజు బకాయిలు రాకపోవడంతో విద్యార్థులకు, యాజమాన్యాలకు తప్పని ఇబ్బందులు కలెక్టర్కు వినతి

-కోర్సులు పూర్తి అయిన సర్టిఫికెట్లు పొందలేక పోతున్న విద్యార్థులు

కామారెడ్డి ,జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ తెలుగునాడు విద్యార్థి సమైక్య (టిఎన్ఎస్ఎఫ్), తెలంగాణ జన సమితి (టీజేఎస్) ఆధ్వర్యంలో సోమవారంప్రజావాణిలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సం గ్వాన్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఫీజు బకాయిలు రాకపోవడంతో వివిధ కోర్సులు పూర్తి అయినప్పటికీ కళాశాలల నుండి వారి యొక్క సర్టిఫికెట్లను పొందలేకపోతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎన్నో సందర్భాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలను విడుదల చేస్తానని తెలియజేయడం జరిగిందని, స్వయంగా నాడు విద్యార్థి సంఘాలు నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగిందని ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదురుకుంటున్నారని వెంటనే ప్రభుత్వం పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేసి న్యాయం చేయాలని అన్నారు.

## సదాశివనగర్ రైతువేదికలో యూరియా కోసం రైతులు ఆందోళన



కామారెడ్డి, జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ రైతువేదికలో యూరియా కోసం రైతులు ఆందోళనకు దిగారు. సీరియల్ ప్రకారం యూరియా ఇవ్వడం లేదని, ఇష్టం వచ్చినట్లు ఇస్తున్నారని రైతులు ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. రైతులు యూరియా కోసం బుక్ చేసుకున్న యూరియా దొరకడం లేదని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి పడిగాపులు కాసినా యూరియా మాత్రం దొరకడం లేదని ఆన్లైన్ విధానం రద్దు చేయాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని యూరియా ఆన్లైన్ బుకింగ్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్య తీసుకొని ఆన్లైన్ బుకింగ్ చేసుకున్న రైతులకు యూరియా బస్తాలు అందే విధంగా కృషి చేయాలన్నారు. యూరియా కోసం రైతులు లైన్లు కట్టిన యూరియా మాత్రం దొరకడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆన్లైన్ బుకింగ్ ను ఎత్తివేయాలని రైతులు కోరుతున్నారు. సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డిలోని సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులకు యూరియా అందకపోవడంతో కొద్దిసేపు ఆందోళన పరిస్థితి ఏర్పడింది. దీంతో సొసైటీ అధికారులు ఆన్లైన్ లో బుక్ చేసుకున్న వారికి మరో మూడు రోజులు పాటు యూరియాను సప్లై చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులకు కొద్దిగా ఊరట లభించింది. దీని పై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని యూరియా ఆన్లైన్ బుకింగ్ చేసుకున్న రైతులకు యూరియా అందే విధంగా కృషి చేయాలన్నారు.

## కలెక్టర్ అధ్యక్షతన ఆహార భద్రత సలహా కమిటీ సమావేశం

కామారెడ్డి, జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్లో జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆహార భద్రత అధికారి జి. విక్రమ్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ హాస్టళ్లలోని వంటవారు అందరూ తప్పనిసరిగా మంచి పరిశుభ్రత పద్ధతులు పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఆహార భద్రత శాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## వి.హెచ్.ఎస్.ఎన్.సి సమావేశం నిర్వహణ

-ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితం,
హెచ్.పీ.వీ వ్యాక్సిన్ పై అపోహ వద్దు
- సర్పంచ్ పగడాల

తెలంగాణ పత్రిక/దమ్మపేట(జూన్ 08)

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతీ నెల నిర్వహించే గ్రామ ఆరోగ్య, పారిశుధ్య మరియు పోషకాహార కమిటీ సమావేశంను సోమవారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. త్రాగు నీరు, పారిశుధ్యం, గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, సీజనల్ వ్యాధులు నివారణ చర్యలు, హెచ్.పి.వి వ్యాక్సిన్, క్షయ వ్యాధి, కాన్పు కాన్పు మధ్య గ్యాప్, అంగన్వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న సేవల పనితీరు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ హెచ్.పీ.వీ వైరస్ వ్యాక్సిన్ పై అపోహలు పెట్టుకోవద్దని 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ప్రభుత్వం ముందస్తు నివారణ చర్యగా మన పిల్లల భవిష్యత్తు కోసం అందిస్తుంది అన్నారు. హెచ్పీవీ



వ్యాక్సిన్ మహిళల్లో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నివారిస్తుందని తెలిపారు. సుఖ ప్రసవం కోసం స్థానిక పీ.హెచ్.సీ లో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలి అన్నారు. మొదటి కాన్పు అయ్యి రెండో బిడ్డ కాన్పు గ్యాప్ మూడు సంవత్సరాలు ఉండాలని అన్నారు. తక్కువ సమయంలో రెండోసారి గర్భం దాల్చితే అది తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది అన్నారు. కాపర్ టి, లూప్ అని పిలిచే గర్భ నిరోధకం అనేది పిల్స్ వాడడం కంటే లూప్ వేయించు కోవడమే చాలా మంచిది అని తెలియజేశారు. క్షయ వ్యాధి అనేది గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటువ్యాధి. టీబీ అనేది రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉన్నవారికి. హెచ్.ఐ.వి / ఎయిడ్స్, షుగర్ ఉన్నవారికి, పోషకాహార లోపం ఉన్నవారికి. టీబీ రోగులతో ఎక్కువ కాలం సన్నిహితంగా గడిపే వారికి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి కావున రెండు వారాలు కన్నా ఎక్కువ దగ్గే వారు టెస్ట్ చేయించుకొని జాగ్రత్త పడాలి అన్నారు. వర్షాకాలం దృష్ట్యా దోమలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వస్తది కనుక పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, పసుమర్తి కుసుమాంబ, అంగన్వాడీ టీచర్లు గోళ్ళ సీతారావమ్మ, బి. రమణ, మంగాదేవి, అలివేలు, విజయ, ,విజయలక్ష్మి, ఆశాలు రజని, వరలక్ష్మి, సంధ్య, సమ్మక్క రమాదేవి, నారాయణమ్మ, గ్రామస్తులు దాసరోజు రామబ్రహ్మం, వనమాల సూరిబాబు, శంకరవర అయ్యప్ప, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం జరగాలి: పోలాస నరేందర్

-బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక

ఉమ్మడి రాష్ట్ర పాలనలో స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగ ఫలాలు అందక సబ్బండ వర్గాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, సమాన న్యాయం జరగాలని ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పోలాస నరేందర్ కోరారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనల మేరకు బలహీన వర్గా లకు రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ, ఉపాధి, ప్రమోషన్లు, క్రీడా రంగాల్లో జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని అన్నారు.బీసీలపై దాడులు, కులాల పేరుతో అవమానాలు,



అణచివేత ఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా "బీసీ రక్షణ చట్టం" తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీల ఆత్మగౌరవం, వ్యక్తిత్వ పరిరక్షణకు ఈ చట్టం అవసరమని పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో కులగణనను కూడా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులగణన ద్వారా మాత్రమే బీసీలకు నిజమైన సామాజిక న్యాయం జరిగే అవకాశముందని, దీనికి ఎలాంటి న్యాయపర మైన అడ్డంకులు లేవని తెలిపారు.స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగ హక్కులు అట్టడుగు వర్గాలకు పూర్తిస్థాయిలో అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, మహాత్మా జ్యోతిబా పూలే మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పోలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## డా.నాగజ్యోతి కి నివాళ్లు అర్పించిన సౌత్ క్యాంపస్ అధ్యాపక బృందం

కామారెడ్డి , జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ యూనివర్సిటీ న్యాయ శాస్త్రం విభాగం కాంట్రాక్ట్ అధ్యాపకులు డా. నాగజ్యోతి ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటిస్తూ సౌత్ క్యాంపస్ అధ్యాపక బృందం ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, పూలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ యూనివర్సిటీ న్యాయ శాస్త్రంలో అధ్యాపకురాలిగా డా. నాగజ్యోతి సేవలు మరువలేనివని అన్నారు. విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ బోధన చేసేవారని అన్నారు.ఈ కష్ట సమయంలో వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.నారాయణ మాట్లాడుతూ డా.నాగజ్యోతి 15 సంవత్సరాలుగా



యూనివర్సిటీ న్యాయ శాస్త్రం విభాగంలో అధ్యాపకురాలిగా సేవలు అందించి అకాల మరణం చెందటం బాధాకరం అన్నారు. 15 ఏళ్లుగా సేవలు చేసిన కారణంగా ఆమె సేవలను గుర్తిస్తూ విశ్వ విద్యాలయం,ప్రభుత్వం ఆమె కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ మరియు సామాజిక భద్రత కింద ప్రతీ కాంట్రాక్ట్ అధ్యాపకుల కుటుంబానికి 10 లక్షల గ్రాట్యుటీ, సమగ్ర ఆరోగ్య బీమా అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని విశ్వ విద్యాలయ అధికారులకు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి,తూటా ప్రధాన కార్యదర్శి డా.మోహన్ బాబు, హాస్టల్ వార్డెన్ డా.యాలాద్రి, వుమెన్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, డా.సరిత పిట్ల ,అధ్యాపకులు డా.అంజయ్య, డా.హరిత, డా.లలిత, డా.నాగరాజు, డా.సబిత, డా.ప్రతిజ్ఞ, డా.కవిత, డా.నారాయణ, డా.రమాదేవి, డా.నర్సయ్య, డా.నిరంజన్ శర్మ, శ్రీకాంత్, దిలీప్ డా.ఇంద్రకరణ్,డా.కిషన్, డా.సునీల్, డా.కనకయ్య, డా.పోతన్న, డా.శ్రీనివాస్, డా.మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన సందీప్ కుటుంబానికి పరామర్శ

-మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాలతో రూ. 5వేల ఆర్థిక సాయం
-బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ధైర్యంలి

మంగపేట, జూన్ 08 ( తెలంగాణ పత్రిక):

మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన నానవరపు సందీప్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ల ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మృతుని నివాసానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సందీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి కాంగ్రెస్ పార్టీ తరపున ఐదు వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యువకుడు సందీప్ అకాల మరణం చెందడం అత్యంత బాధాక రమని, వారి కుటుంబానికి మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు అశోక్ లు ఎల్ల ప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఎలాంటి



కష్టం వచ్చినా పార్టీ తరపు న ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతా పున్నారావు, సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ పచ్చ శేషగిరిరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మల్లూరు దేవస్థానం చైర్మన్ ఎర్రంగారి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల మహిళా ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, యువజన నాయకులు బట్టర్ శెట్టి గౌతం కుమార్, బసర్గాని నాగార్జున, సీనియర్ నాయకులు అబ్బాస్ రాజు, గూడూరు రంజిత్ కుమార్, కొల శివ, ఏంపెల్లి వీరాస్వామి, దాసరి బుజ్జి, స్థానిక గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబారిపేటలో విద్యుత్ శాఖ అధికారులపై ప్రజలఆగ్రహం

కామారెడ్డి , జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని అంబర్పేట గ్రామ సర్పంచ్ శ్రీమతి ఆరుట్ల కవిత అధ్యక్షతన ప్రత్యేక అధికారి ఎన్ ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో గ్రామంలో గ్రామ సభ నిర్వహించ డం జరిగింది ఇందులో భాగంగా అన్ని సంబంధిత. శాఖ అధికారుల తో చర్చించదమైనది విద్యుత్ శాఖ అధికారుల పై ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది మిగతా శాఖ అధికారుల పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేసి నారు అన్ని శాఖ అధికారు ఉపాలక వర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రోడ్డు నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి: సీపీఎం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక



వేములవాడ పట్టణంలోని కమాన్ నుంచి బైపాస్ రోడ్డు మీదుగా మున్నూరు కాపు సత్రం భవనం వైపు వెళ్లే మార్గంలో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని బిల్లులు నిలిపివేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది.సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, డ్రైనేజీ పనుల కోసం రోడ్డు మధ్యలో తవ్వకాలు చేపట్టిన సమయంలో వెలికితీసిన మట్టిని సరైన విధంగా వినియోగించకుండా, పనులు పూర్తయిన అనంతరం వేయాల్సిన మొరం స్థానంలో కేవలం కంకర డస్ట్ వేసి తూతూమంత్రంగా పనులు నిర్వహించారని ఆరోపించారు.దీంతో రోడ్డు మీద దుమ్ము, ధూళి అధికంగా ఎగిసిపడుతూ ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పూర్తిగా విస్మరించబడ్డాయని విమర్శించారు.అందువల్ల సంబంధిత కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు అతని బిల్లులను నిలిపివేయాలని కోరారు. అలాగే రోడ్డు మరమ్మతు పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పునఃనిర్మించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, రోడ్లు-భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని గురిజాల శ్రీధర్ కోరారు.

# మినీ వృద్ధాశ్రమ స్థాపనకు ప్రభుత్వ అనుమతి పొందిన శేఖర్ సేనాపతి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక



సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలుస్తున్న యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి తన సొంత ఇంటిని ఆశ్రమంగా తీర్చిదిద్దే సంకల్పంతో చేపట్టిన ప్రయత్నాలకు ఫలితం దక్కింది. వేములవాడ పట్టణ 15వ వార్డు పరిధిలోని చెక్కపల్లి రోడ్, హన్మక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్న మినీ వృద్ధాశ్రమానికి ప్రభుత్వం అధికారిక లైసెన్స్ మంజూరు చేసింది.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం ఆశ్రమ లైసెన్స్ పత్రాన్ని శేఖర్ సేనాపతికి అందజేశారు.శేఖర్ సేనాపతి మాట్లాడుతూ, సమాజంలో నిరాశ్రయులు, వృద్ధులకు సేవ చేయాలనే మానవతా దృక్పథంతో 2020లో ఆశ్రమ నిర్మాణ పనులను ప్రారంభించామని తెలిపారు. కరోనా పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా దాతల సహకారంతో రూపాయి రూపాయి కూడబెట్టి నిర్మాణ పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.గత ఏడాది కాలంగా ప్రభుత్వ అనుమతులు, ఆశ్రమ లైసెన్స్ కోసం నిరంతరంగా కృషి చేశామని, చివరకు అధికారిక గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ప్రస్తుతం ఆశ్రమంలో కొంత పెయింటింగ్, సిమెంట్ పనులు మిగిలి ఉన్నాయని, అవి పూర్తయిన వెంటనే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆ కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ఆశ్రమాన్ని ప్రారంభించే అవకాశం ఉందని శేఖర్ సేనాపతి వెల్లడించారు.సమాజ సేవ పట్ల అంకితభావంతో తన సొంత ఇంటి స్థలాన్ని వృద్ధాశ్రమంగా మార్చి అవసరమైన వారికి ఆశ్రయం కల్పించాలనే శేఖర్ సేనాపతి సంకల్పాన్ని పలువురు అభినందించారు.

# తొర్రూరు మున్సిపాలిటీలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలి

-డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు పంచాలి

-సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ ల డిమాండ్

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు అధికారులను కోరారు. సోమవారం రోజు మండల కేంద్రంలో మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన 9,10 వార్డు సభ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ లకు సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్ తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు మాట్లాడుతూ, తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్మాణం పూర్తయిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంచాలని వారు డిమాండ్ చేశారు. చాలాకాలం నుండి ఇదిగో పంచుతాం అదిగో పంచుతామని పేద ప్రజలకు ఆశలు చూపుతూ, ప్రజలు మభ్యపెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో మొదటి విడతలో మంజూరైన ఇందిర ఇండ్లు పూర్తిస్థాయిలో లబ్ధిదారులు నిర్మాణం చేసుకోలేదని, నిర్మాణం చేయని, ఇండ్లను కట్టుకోగలిగిన లబ్ధిదారులకు ఇచ్చి, వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్ పాలకవర్గం పైన ఉందని వారు ఈ సందర్భంగా తెలిపారు. చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన అప్పటికి కూడా, పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు.9,10 వార్డులు పాత ఊరు కావడం వల్ల గల్లీ ఇరుకుగా ఉండి, చెత్త తీసుకురావడానికి ట్రాక్టర్ గల్లీలలోకి పోవడం లేదని, వాటిని ట్రాక్టర్లు, వేరే వెహికల్స్ పోయే విధంగా వెడల్పు చెయ్యాలని, అదేవిధంగా అస్తవ్యస్తంగా ఉన్నటువంటి సీసీ రోడ్లు డ్రైనేజి పనులను పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని వారు అధికారులను కోరారు. పై సమస్యల పరిష్కారం కోసం అధికారులు పాలకవర్గం కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని లేకుంటే ప్రజలందరిని కలుపుకొని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తామని వారు అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, వెంకట్ రెడ్డి, తిమ్మడి రవి, యాకన్న, శ్రీరంగం రామకృష్ణ ,రాధ, దస్తరి భాగ్య, ఎండి షమీనా, అమీనా శోభ, శ్రీలత లక్ష్మి, చెన్నమ్మ, సౌజన్య, శాంతమ్మ, ఈగ శోభ

# అక్రిడేషన్లు వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇవ్వాలి

-జెఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్కు వినతి.


పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 08 ( తెలంగాణ పత్రిక )



జర్నలిస్ట్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు తంగళ్ళపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్కడేషన్ కార్స్ ఇవ్వాలని, ప్రతిరోజు వార్తను కవర్ చేస్తున్న విషయాలు డిపిఆర్ఓ కు తెలుసునని, మరి అలాంటి వారి అందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 75% రాయితీ ఇవ్వాలని కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర ఈసీ మెంబర్స్ వోడ్నాల లత, కన్నూరి రాజు, గౌరవ అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్,ఉపాధ్యక్షులు దేవ్ రాజలింగం, రాజ్ కుమార్, నరసయ్య, రేవెల్లి తిరుపతి, వడ్లకొండ మహేందర్ గౌడ్, అశోక్, బాలరాజు, లింగయ్య, జెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు

# సెల్ అనీమియా హైపోథల సేమియా నియంత్రణ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 8



సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆధ్వర్యంలో సికిల్ సెల్ అనీమియా హైపోథలసేమియా నియంత్రణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి స్టేట్ డైరెక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్, హైదరాబాద్ డాక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై జిల్లాలోని డీసీహెచ్ఎస్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్లు వివిధ కార్యక్రమాల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో సికిల్ సెల్ అనీమియా హైపో థలసేమియా కేసుల గుర్తింపు, నివారణ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు గర్భిణీ స్త్రీలు వారి భర్తలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, ఇద్దరికీ పాజిటివ్‌గా తేలినట్లయితే గర్భస్థ శిశువుకు కూడా తగిన పరీక్షలు చేయాలని తెలిపారు. అదేవిధంగా నవజాత శిశువులకు జననం జరిగిన 48 గంటల తర్వాత సికిల్ సెల్ అనీమియా హైపో థలసే మియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచి ంచారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని టీచింగ్ హాస్పిట ల్స్ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. స్క్రీనింగ్ పరీక్ష లు నిర్వహించే స్టాఫ్ నర్సులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి, పరీక్షల నిర్వహణ విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో భద్రాచలం, చర్ల ప్రాంతాల్లో కొత్త కేసుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే భద్రాచలం, పాల్వంచ, ఇల్లందు, అశ్వారావుపేట, మణుగూరు చర్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో సికిల్ సెల్ అనీమియా, హైపో థలసేమియా స్క్రీనింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్రమ పురోగతిని పర్యవేక్షించాలని, అన్ని డెలివరీ పాయింట్లలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులకు శిక్షణ అందించి వారి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, డాక్టర్ దినేష్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా రెవెన్యూ అధికారి కె.వై. ప్రసాద్ పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల టీజీ ఆర్ఎస్ఎ



జగిత్యాల జూన్ 08 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన కె.వై.ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో ఘనంగా సన్మానించిన జగిత్యాల జిల్లా టిజి ఆర్ఎస్ఎ కార్యవర్గము మరియు జిల్లా తహసీల్దార్ సంఘం టీజీటిఎ,జీపీవో ల సంఘం ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య,కలెక్టరేట్ ఎఓ వెంకటకిషన్,తహసీల్దార్,మునిందర్, ఉదయ్, రవికాంత్, వరంధన్,టీజీ ఆర్ఎస్ఎ ప్రచార కార్యదర్శి పంగ రాజేశం,టిజి ఆర్ఎస్ఎ ప్రతినిధుల రాజేందర్ రావు,రంగారావు ,రాజేంద్రప్రసాద్,జీపీవో లు నరేష్,నర్సయ్య,అంజయ్య,రమేష్, మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈదురుగాలులకు రేకుల షెడ్ కూలి వ్యక్తి మృతి


సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ఈదురుగాలుల కారణంగా రేకుల షెడ్ కూలిపోవడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో వీచిన బలమైన ఈదురుగాలులకు గ్రామంలోని ఓ పంక్చర్ షాపు రేకుల షెడ్ పూర్తిగా ఎగిరిపడి రోడ్డుకు అవతలివైపు పడింది. ఆ సమయంలో షెడ్‌లో ఉన్న బీహార్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ షంషద్ (31) రేకుల షెడ్‌తో పాటు రోడ్డుపై పడిపోయి డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన షంషద్‌ను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 9:28 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి బావమరిది సద్దాం మహ్మద్ అన్సారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ వెల్లడించారు.

# కుల బహిష్కరణ చేశారని ప్రజావాణిలో ఫిర్యాదు


కామారెడ్డి, జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం కుల బహిష్కరణ చేశారని ప్రజావాణిలో బిక్కనూరు మండలం రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన దొంకెని నర్సింలు మంజుల లు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా దొంకెని నర్సింలు మంజుల మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం 30 తేదీ ఏప్రిల్ 2025 సంవత్సరంలో నా కుమారుడు దొంకేని నవీన్ కుమార్ మా కులానికి చెందిన అమ్మాయి గర్గుల ప్రతిభ మాల కులంతో కుటుంబ సభ్యుల మరియు కులం సభ్యుల సమితి లేకుండా వారిద్దరూ మేజర్లు అయినందున ఆర్య సమాజ్గాయత్రి నగర్ కాప్రా మేడ్చల్ మల్కాజిగిరిలో ప్రేమ వివాహం చేసుకున్నారని, తర్వాత కొన్ని రోజులకు ఇంటికి వస్తే సంప్రదాయం ప్రకారం కులం అందరికీ రామేశ్వరపల్లి రెడ్డి ఫంక్షన్ హాల్లో విందు కూడా ఇవ్వడం జరిగిందని, మా మాల మా కులస్తులను కాదని పెళ్లి చేసుకున్నందుకు మా కుల పెద్దలు 50వేల రూపాయలు జరిమానా కడితేనే మా కులం వారితో మాట్లాడాలని అంటున్నారని ఎవరు కూడా మాతో మాట్లాడడం లేదని దీనిపైన జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని మా కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్ అందజేత

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు కృతజ్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08,తెలంగాణ పత్రిక

పలువురు దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పందించి.. సమస్యకు పరిష్కారం చూపారు.ముస్తాబాద్ మండలం గూడెంకు చెందిన చింతకింది లస్మయ్య, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన ముద్రకోల దీన దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తక్షణమే స్పందించి చింతకింది లస్మయ్య కు మాన్యువల్ ట్రై సైకిల్, ముద్రకోల దీనకు వీల్ చైర్ అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారికి వెంటనే మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో స్పందించి మాన్యువల్ ట్రై సైకిల్, వీల్ చైర్ అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇస్లావత్ దసరా నాయక్.కృష్ణను అక్రమ అరెస్ట్

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 8.

యం.సి.పి.ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సిపిఎం శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కృష్ణ అరెస్టుకు ఖండన. శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ఈ రోజు ఉదయం ఎం.సి.పి.ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ నడిగడ్డ తాండ లోని తన ఇంటి వద్ద ముందస్తు పేరుతో మియాపూర్ పోలీసులు అరెస్టు చేయడాన్ని, సిపిఎం శేర్లింగంపల్లి మండల కార్యదర్శి కృష్ణ ని శాంతినగర్ లోని తన ఇంటి వద్ద నుండి చందనగర్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధికి తరలించడాన్నీ ఎం.సి.పి.ఐ (యు) హైదరాబాద్ నగర్ గ్రేటర్ కమిటీ నాయకులు మైదం శెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, వై. రాంబాబు తీవ్రంగా ఖండించారు. శేర్లింగంపల్లి మండల పరిధిలోని అనేక ప్రయాస సమస్యల మీద పోరాటాల నిర్వహిస్తున్న వామపక్ష కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుష త్వాన్ని చాటడం హేమమైన చర్యగా భావించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే



ప్రజా ప్రభుత్వమైతే ప్రజల కోసం పోరాడే వారిపై ఇలాంటి అరెస్టు కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సభావాని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక్కడ ప్రజల సమస్యలపై నిరంతరం గళం విప్పుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తూ కృషి చేస్తున్నారు. ఇతను ఈ రోజు మియాపూర్ లో జరుగు ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి ప్రభుత్వం దృష్టిని ఎక్కడ ఆకర్షిస్తాడో అన్న అక్కసుతోనే అరెస్టు చేశారని ఎం.సి.పి.ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ అభిప్రాయపడుతూ, దశరథ్ నాయక్, కృష్ణ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

# గ్రామ ప్రగతికి ప్రత్యేక గ్రామ సభలు దోహదం

రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 08 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో సోమవారం నాడు గ్రామసభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.గ్రామ ప్రగతి, అభివృద్ధిపై చర్చించుకోవడానికి ప్రత్యేక గ్రామ సభలు దోహద పడతాయని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కార్యాచరణ, ప్రణాళిక రూపొందించవచ్చని పాల మాకుల గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్-అలైవ్ తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. తమ మండల, గ్రామాల్లో ఉన్న అధికారులు శాఖల వారీగా ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారు అనే విషయాలపై సంపూర్ణ అవగాహన ప్రజలు కలిగి ఉండాలని అన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయడం గ్రామ పంచాయితీ బాధ్యత అని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయితీ వాహనానికి అందించాలని




అన్నారు. మన ఆరోగ్యం పాడవకుండా ఉండాలంటే స్వచ్ఛందంగా ఈ సూచనలు పాటించాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్రమం తప్పకుండా నీటి ట్యాంకులను బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛమైన నీటి సరఫరా అందించే బాధ్యత అధికారులపై ఉంటుందని, నీటి సరఫరా, నిర్వహణ సక్రమంగా లేకపోతే ప్రజలు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓ లకు ప్రజలు సహకరించాలని అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు.కార్యక్రమంలో , శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి , అధికారులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు

**-ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 8:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫీజు రియంబర్స్మెంట్ కు నిధులు విడుదల చేయకుండా పాలక ప్రభుత్వాలు పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మండిపడ్డారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యశ్వంత్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పార్టీ కార్యాలయం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా విద్యార్థుల




తలరాతలు మారడం లేదని అన్నారు. కళాశాల యజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న పట్టించుకునే నాధుడే లేదని ప్రశ్నించారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని ఉపాధ్యాయులు ఎన్నిమార్లు ప్రభుత్వాన్ని వేడుకున్న పాలకులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వీడియోటం లేదు ఇది ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను బడా వ్యాపారంగా చేసుకొని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల్ని చదివించలి అంటే వారి దగ్గర ఉన్న బంగారము ఆస్తులు అమ్ముకునే దుస్థితి నెలకుంది అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయులను ఉన్నతాధికారులను స్పందించి ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు అబ్దుల్, ఆంగోత్ అనిల్, వినయ్, రఫీ పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం తో భూసార రక్షణ






ఓదెల జూన్ 08 తెలంగాణ పత్రిక

మండలం లోని ఓదెల, నామ్సానిపల్లి, కొమిర, జీలకుంట, సానగొండ, రూపునారాయణపేట , ఇందుర్తి, గోపరపల్లి , హరిపురం , పిట్టల ఎల్లయ్య పల్లె, గ్రామ పంచాయతీ ల లో సోమవారం మండల అధికార యంత్రాంగం ద్వారా గ్రామ సభలు ఆయా గ్రామపంచాయతీ సర్పంచుల అధ్యక్షతతో నిర్వహించారు. పలు అధికారులు మాట్లాడుతూ గ్రామంలో వివిధ మౌలిక వసతులపై మరియు గ్రామ అభివృద్ధి పై పలువురు అధికారులు చూసినవి చేశారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వలన అస్థిర వర్షాలు నమోదు అవుతాయి అని తెలిపారు. రైతులు ఆరుతడిపంటలు, తక్కువ నీరు ద్వారా పండే పంటలు వేసుకోవాలి అని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వరి పంట వేసే రైతులు మధ్యకాలిక, స్వల్పకాలిక వరి రకాలను వేసుకోవాలి అన్నారు. కేతి బచావో అభియాన్ లో భాగంగా రైతులు సాగు నేలను కాపాడుకోవాలి అన్నారు. పంట వ్యర్థాలు కాల్చకుండా భూమి లో కలియదున్నాలి అన్నారు. అధికమైన ఎరువులు, పురుగుమందులు, గడ్డి మందులు స్ప్రే చేయకుండా సహజ ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో పంటల సాగు చేయాలి అన్నారు. దీని ద్వారా భూసారం పెరుతుంది అన్నారు. భవిష్యత్తు తరాలకు సారవంతమైన వ్యవసాయ భూములను ఇవ్వాలి అని అన్నారు కార్యక్రమంలో. సర్పంచులు గంగిశెట్టి ప్రభాకర్. గోలి లింగారెడ్డి. పిట్టల రవికుమార్ ముదిరాజ్. రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి.. బొంగోని రమ శ్రీనివాస్ . విజయ నాగరాజు. తో పాటు వివిధ ప్రభుత్వం రంగాల అధికారులు పాల్గొన్నారు

# రగుడులో మాదిగ కుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మొదటి వార్డు రగుడులో మాదిగ కుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని కుల పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడిగా సిరిసిల్ల నరసయ్యను ఎంపిక చేశారు. నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా కుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి, యువత భాగస్వామ్యం వంటి అంశాలపై సభ్యులు చర్చించారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మహేందర్, గొల్లపల్లి మహిపాల్, గొల్లపల్లి నవీన్, గొల్లపల్లి ప్రవీణ్, సిరిసిల్ల రాజనర్సు, సిరిసిల్ల దేవయ్య, సిరిసిల్ల లక్ష్మణ్, సిరిసిల్ల లింగం, సిరిసిల్ల లక్ష్మీరాజం, సిరిసిల్ల దేవయ్య (చిన్న), గొల్లపల్లి రాజమల్లు, గొల్లపల్లి మధు, చంద్రగిరి దేవయ్య, చంద్రగిరి నర్సయ్యతో పాటు కుల పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సిరిసిల్ల నరసయ్య మాట్లాడుతూ, కుల సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ సభ్యులందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. సంఘ బలోపేతంతో పాటు సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో సభ్యుల అభ్యున్నతికి ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# బిబిపేట ఆర్యవైశ్యుల కైలాస్ మానస సరోవర యాత్ర



కామారెడ్డి ,జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పరమశివుడు ఆవాసం ఉండే కైలాస పర్వతం లో గల మానససరోవర్ యాత్రకు కామారెడ్డి జిల్లా బీబీపేట ఆర్యవైశ్య సంఘం సభ్యులు మురికి శ్రీనివాస్, తడుపునూరి రమేష్, ఎర్రం ప్రసాద్ దంపతుల సమేతంగా తరలి వెళ్లారు 12 రోజులు సాగే క్లిష్టతరమైన యాత్ర విజయవంతంగా ముగించాలని ఆ పరమశివుని కోరుతున్నాము.

## గూడూరు పోలీసుల చేత గంజాయి విక్రేత అరెస్ట్

**-325 గ్రాముల గంజాయి స్వాధీనం**



గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 8. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి నిర్మూలన చర్యల్లో భాగంగా, సోమవారం రోజున గూడూరు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, అతని వద్ద నుండి 325 గ్రాముల గంజాయి స్వాధీనం



చేసుకున్నారు. అరెస్టు చేయబడిన వ్యక్తి బండి శ్రావణ్ కుమార్ (23) సంవత్సరాలు గల వ్యక్తి రంగశాయిపేట గ్రామం, మహబూబాబాద్ మండలానికి చెందినవాడిగా గుర్తించారు. విచారణలో అతను గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. నిందితుడి వద్ద నుండి గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మార్కెట్ విలువ సుమారు 16,200 రూపాయలుగా అంచనా వేయబడింది. నిందితుడిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లాలో గంజాయి అలాగే ఇతర మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి లు హెచ్చరించారు.

# అడ్మిషన్ తో పాటు పండ్ల మొక్క తల్లిదండ్రులకు బహూకరణ



ఓదెల జూన్ 08 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో విన్నతున రీతిలో బడిబాట కార్యక్రమం చేపట్టిన ఉపాధ్యాయులు ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన ఫ్రీ ప్రైమరీ నుండి 5వ తరగతి వరకు పిల్లలను అడ్మిషన్ చేసే కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా తల్లిదండ్రుల ఇంటికి పోయి పిల్లలను అడ్మిషన్ చేసుకుంటూ తల్లిదండ్రులకు పండ్ల మొక్క బహూకరించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలికలతో పాటు మెరుగైన విద్యను అందించేందుకు సకల సౌకర్యాలు ఉన్నాయని పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి తల్లిదండ్రుల ఖర్చులు తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు తవటం సంతోష్ ఉపాధ్యాయురాలు సుమలత తో పాటు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలి

–బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి




మాడుగులపల్లి//నల్గొండ//జూన్ 8:(తెలంగాణ పత్రిక):-

మాడుగుల పల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా వ్యవసాయ సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని అదేవిధంగా రైతులకు సేంద్రియ పద్ధతి ద్వారా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని రసాయనిక ఎరువులను తగ్గించాలని సేంద్రియ ఎరువులు వాడాలని పెంచాలి అని ఇట్టి విషయంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. అదే విధంగా నకిలీ విత్తనాలను అరికట్టాలని ఎవరైనా రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలను విక్రయించినట్లాయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా నాయకులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమళ్ళ నాగరాజు, మండల నాయకులు దాసరి యాదగిరి, రామలింగయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 15 మంది అంగన్‌వాడీ సిబ్బందికి పదవీ విరమణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 08, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 65 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బందికి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పదవీ విరమణ కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం తెలిపారు.
సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాల ప్రకారం, జిల్లా కలెక్టర్ అనుమతితో వేములవాడ ప్రాజెక్టు పరిధిలో ఇద్దరు, సిరిసిల్ల ప్రాజెక్టు పరిధిలో 13 మంది కలిపి మొత్తం 15 మంది అంగన్‌వాడీ సిబ్బందికి పదవీ విరమణ అవకాశం కల్పించారు.పదవీ విరమణ పొందుతున్న వారిలో 8 మంది అంగన్‌వాడీ టీచర్లు, 7 మంది అంగన్‌వాడీ హెల్పర్లు ఉన్నట్లు తెలిపారు. వారికి రావలసిన పదవీ విరమణ ప్రయోజనాల మంజూరుకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి పంపనున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రక్రియకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, తగిన వయస్సు నిర్ధారణ పత్రాలు మరియు ఇతర ఆధారాలతో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు హాజరుకావాలని సూచించారు.

# ఎంత అందంగా ఉంటే మాత్రం భార్యను పక్కన పెట్టి అత్తను పెళ్లాడతారా

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రపంచంలో ఏడా దొరకని క్రైమ్ అంతా ఒక్క యూపీలోనే దొరుకుతుంది. చిత్ర విచిత్ర సంఘటనలు అన్ని ఇక్కడే కనిపిస్తాయి. తాజాగా అలాంటి ఓ ఘటనే ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అందేంటో తెలుసుకోవాలి అంటే ఈ స్టోరీ చదవాల్సిందేప్రపంచంలో ఎక్కడ జరగని చిత్ర విచిత్ర సంఘటనలన్నీ.. యూపీలోనే వెలుగు చూస్తూ ఉంటాయి. తాజాగా అలాంటి ఘటనే మరొకటి తెరపైకి వచ్చింది. అత్తంటే తల్లి తర్వాత తల్లి అంటారు. కానీ ఇక్కడో వ్యక్తి ఏకంగా భార్య తల్లినే పెళ్లాడి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. అవును వినడానికి వింతగా అనిపించినా ఇది వాస్తవం. వీరిద్దరూ కోర్టు సమక్షంలోనే పెళ్లి చేసుకొని దండలు మార్చుకున్నారు. దీనికి



సంబంధించిన ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోందినివేదికల ప్రకారం.. యూపీకి చెందిన ఓ వ్యక్తికి కొన్నాళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే పెళ్లైన తర్వాత అతడు భార్య తల్లితో సంబంధం పెట్టుకున్నాడు. ఆమె కూడా అల్లుడికి సహకరించడంతో ఇద్దరూ కొన్నాళ్ల పాటు వ్యవహారం నడిపించారు. కొన్ని రోజుల తర్వాత ఇద్దరూ కలిసి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించారు. ఇక నేరుగా కోర్టుకు వెళ్లి అక్కడే పెళ్లి చేసుకొని దండలు మార్చుకున్నారు.ఇక పెళ్లి తర్వాత చేతిలో మ్యారేజ్ సర్టిఫికేట్ పట్టుకుని కెమెరాకు ఫోజులు ఇచ్చారు. అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు ఈ ఫోటోలను తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంతో ఇవి కాస్త ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఈ వైరల్ వీడియోను చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. సమాజం ఎటు పోతోంది అంటూ కొందరు కామెంట్లు పెడుతుంటే, మరికొందరు ఇది నిజమేనా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ వింత వ్యవహారంపై స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తున్నప్పటికీ.. పోలీసులకు మాత్రం ఎలాంటి ఫిర్యాదు అందలేదు

# ఇందిరమ్మ ఇల్లు కట్టినా తప్పని తిప్పలు

–ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేసిన బాధితులు

కామారెడ్డి , జూన్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సొంతింటి కల నెరవేరిందన్న ఆనందం ఆ పేదల గడప దాటకముందే అప్పుల భారం వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇల్లు నిర్మించుకుని ఐదు నెలలు గడుస్తున్నా, ప్రభుత్వ రికార్డుల్లో బిల్లులు మొండిచేయి చూపించడంతో కామారెడ్డి జిల్లా తాడ్వాయి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల బాధితులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారుల చుట్టూ తిరిగినా శూన్యం: ఈ సందర్భంగా తాడ్వాయి గ్రామానికి చెందిన బాధితులు



కలెక్టరేట్ వద్ద తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ పథకం కింద అన్ని నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్నామని తెలిపారు. నిర్మాణం పూర్తయి, గృహప్రవేశం చేసి దాదాపు నాలుగు నుండి ఐదు నెలలు అవుతున్నా.. తమకు రావాల్సిన రూ. 1,60000/- (లక్షా అరవై వేల రూపాయల) బిల్లులు ఇంతవరకు విడుదల కాలేదని వారు ఆరోపించారు. ఈ విషయమై స్థానిక మండల అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా, వేడుకున్నా ఫలితం లేకుండా పోయిందని, వారి నిర్లక్ష్య వైఖరి వల్లే తాము ప్రజావాణిని ఆశ్రయించాల్సి వచ్చిందని లబ్ధిదారులు పేర్కొన్నారు. అప్పుల పాలవుతున్నాం.. కలెక్టర్ గారే ఆదుకోవాలి: ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతుండటంతో తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# గ్రీన్ కార్డ్ దరఖాస్తుదారులకు శుభవార్త

## ట్రంప్ సర్కార్ నిర్ణయాలను కొట్టివేసిన అమెరికా ఫెడరల్ కోర్టు

తెలంగాణ పత్రిక ప్రతినిధిఅమెరికాలో చట్టబద్ధంగా స్థిరపడాలని, గ్రీన్ కార్డ్ సాధించాలని కలలు కంటున్న వేలాది మంది వలసదారులకు యూఎస్ ఫెడరల్ కోర్టు ఒక పెద్ద శుభవార్త అందించింది. దాదాపు 39 దేశాలకు చెందిన వలసదారుల గ్రీన్ కార్డ్‌లు, వర్క్ పర్మిట్‌లు, ఆశ్రయం, పౌరసత్వ దరఖాస్తుల ప్రక్రియను నిలిపివేస్తూ ట్రంప్ ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన కఠినమైన విధానాలను కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలు చట్టబద్ధంగా చెల్లవని స్పష్టం చేస్తూ రోడ్ ఐలాండ్‌లోని ఫెడరల్ కోర్టు చీఫ్ జడ్జి జాన్ మెక్‌కానెల్ కీలక తీర్పునిచ్చారు. అమెరికాలో చట్టబద్ధంగా స్థిరపడాలని, గ్రీన్ కార్డ్ సాధించాలని కలలు కంటున్న వేలాది మంది వలసదారులకు యూఎస్ ఫెడరల్ కోర్టు ఒక పెద్ద శుభవార్త అందించింది. దాదాపు 39 దేశాలకు చెందిన వలసదారుల గ్రీన్ కార్డ్‌లు, వర్క్ పర్మిట్‌లు, ఆశ్రయం, పౌరసత్వ దరఖాస్తుల ప్రక్రియను నిలిపివేస్తూ ట్రంప్




ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన కఠినమైన విధానాలను కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలు చట్టబద్ధంగా చెల్లవని స్పష్టం చేస్తూ రోడ్ ఐలాండ్‌లోని ఫెడరల్ కోర్టు చీఫ్ జడ్జి జాన్ మెక్‌కానెల్ కీలక తీర్పునిచ్చారుట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చిన ఈ నిబంధనల వల్ల ఎంతో మంది వలసదారుల జీవితాలు చట్టపరమైన సందిగ్ధతలో పడిపోయాయని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (USCIS) తన పరిధిని దాటి, చట్ట విరుద్ధంగా దరఖాస్తులను నిలిపివేసిందని కోర్టు పేర్కొంది. దరఖాస్తుదారులు అందరూ అమెరికా కాంగ్రెస్ రూపొందించిన చట్టాలను, నిబంధనలను సరిగ్గా పాటించినప్పటికీ కేవలం వారు పుట్టిన దేశాల ఆధారంగా వారి ప్రక్రియను నిలిపివేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని కోర్టు స్పష్టం చేసిందిఈ కోర్టు తీర్పుతో గత కొంతకాలంగా నిలిచిపోయిన గ్రీన్ కార్డ్, వర్క్ పర్మిట్ దరఖాస్తుల పునఃపరిశీలన ప్రక్రియ మళ్లీ ప్రారంభం కానుంది. ముఖ్యంగా ఆయా దేశాల నుండి వచ్చి చట్టబద్ధమైన నివాసం కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది విదేశీయులకు, వారిపై ఆధారపడిన కుటుంబాలకు ఈ నిర్ణయం ఎనలేని ఊరటనిచ్చింది. ప్రభుత్వం ఈ తీర్పుపై పైకోర్టుకు అప్పీలు చేసే అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి మాత్రం దరఖాస్తుదారులకు ఇదొక పెద్ద విజయంగా ఇమ్మిగ్రేషన్ నిపుణులు భావిస్తున్నారు

# తెలంగాణకు కేంద్రం భారీ శుభవార్త

## రాష్ట్రంలో మెగా రైల్వే కారిడార్.. గ్రీన్ సిగ్నల్ వచ్చేస్తుంది

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణకు మరో శుభవార్త. రాష్ట్రంలో మరో కొత్త రైల్వే లైన్ పట్టాలెక్కనుంది. ఈ మేరకు డీపీఆర్ ఆమోదం కోసం కేంద్రానికి పంపారు. గ్రీన్ సిగ్నల్ లభించాక పనులు మొదలుకానున్నాయి. ఐదేళ్లల్లో ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. పూర్తి వివరాలు చూస్తే..తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. మరో మెగా కొత్త రైల్వే కారిడార్ ప్రకటించింది. రామగుండం-మనుగూరు మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మించనుంది. ఈ మేరకు త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ఈ నూతన రైల్వే లైన్ 200 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. దీని నిర్మాణానికి దాదాపు రూ.5 వేల కోట్లు అవసరమవుతాయని రైల్వేశాఖ అంచనా వేసింది. బొగ్గు, సిమెంట్, ఖనిజాలు, ఇతర లోహాలతో పాటు ఆహార ధాన్యాలు, కోక్ వంటి సరుకు రవాణాకూ ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని రైల్వేశాఖ అంచనా వేసింది. ఇది పూర్తై అందుబాటులోకి వస్తే దాదాపు ప్రతీ ఏటా రూ.460 కోట్ల ఆదాయం రైల్వేశాఖకు వచ్చే వకాశముంటుందని తెలిపిందిఇక ఏటా 12 మిలియన్ టన్నుల వరకు సరుకు రవాణా చేయవచ్చని. దీని ద్వారా ఆదాయం రూ.720 కోట్లకు పెరుగుతుందని అంచనా వేసింది. ఈ రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం ఎప్పుడో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రైల్వేలశాఖ కూడా అలైన్‌మెంట్ సర్వే, డీపీఆర్ పనులు పూర్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టు పనులపై కేంద్రానికి పలుమార్లు వినతులు పంపింది. త్వరగా పనులు మొదలుపెట్టాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో త్వరలోనే పనులు మొదలుపెట్టేందుకు రైల్వేశాఖ సిద్ధమవుతోంది. ఈ నూతన కారిడార్ వల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణాకు ప్రత్యక్ష కనెక్టివిటీ



ఏర్పడనుంది. దీని వల్ల దాదాపు 150 కిలోమీటర్ల వరకు దూరం తగ్గుతుందని రైల్వేశాఖ చెబుతోంది. డీపీఆర్ ఇప్పటికే కేంద్రానికి సమర్పించగా.. త్వరలోనే ఆమెదం పొందే అవకాశముంది. అనంతరం ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా రవాణా వ్యవస్థకు కూడా ఉతమిస్తుంది. పెరగనున్న కనెక్టివిటీ ప్రస్తుతం కొత్తగూడెం నుంచి రామగుండం మధ్య బొగ్గు రవాణాకు డొర్నకల్, వరంగల్, రామగుండం సెక్షన్ మార్గం ఉపయోగిస్తున్నారు. అయితే ఈ కొత్త రైల్వే లైన్ వల్ల 150 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దీని వల్ల బొగ్గు రవాణాకు అయ్యే ఖర్చు కూడా భారీగా తగ్గుతుంది. మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. డీపీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ వచ్చాక ఏడాదిలోగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఇక సరుకు రవాణాతో పాటు ప్రయాణికులకు కూడా ఇది ఉపయోగపడనుంది. ఒడిశా, ఢిల్లీ, చత్తీస్ గఢ్ వైపు వెళ్లే రైళ్లు భద్రాద్రి కొత్తగూడెం మీదుగా ప్రయాణించవచ్చు. దీని వల్ల దూరం తగ్గనుంది.

# గూడూరు పీహెచ్సీలో టీబీ రోగుల రోగనిర్ధారణ కార్యక్రమం

–ముఖ్య అతిథిగా గూడూరు మేజర్ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



గూడూరు జూన్ 8. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, సోమవారం రోజున గూడూరు పిహెచ్ సి ఆయుష్మాన్ భారతి టీబీ అనుమానిత పేషెంట్లను, మెడికల్ ఆఫీసర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో, ఎక్రే ద్వారా నిర్ధారణ చేపడుతున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ పాల్గొన్నారు. వారితో పాటు హెల్త్ సూపర్వైజర్ గణేష్, ఎస్ టి ఎస్. భాస్కర్, రేడియోగ్రాఫర్ విజేందర్, ఏఎన్ఎం. ఆశా వర్కర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143